


https://www.sreechakranews.com

# శ్రీచక్ర




సంపుటి 7 | సంచిక 301 | కర్నూలు | బుధవారం, 13 మార్చి 2024

SREECHAKRA TELUGU DAILY

పేజీలు 10 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad


# ఓఎన్జీసీ పైపులతో ఉపాధి పోయిన వారికి సాయం




- 23,459 మత్స్యకార కుటుంబాలకు రూ.161.86 కోట్లు
- మత్స్యకారుల కాతాల్లో జమచేసిన సీఎం జగన్
- గతంతో పోలిస్తే మత్స్యకారులకు ఎన్నో రెట్ల మేలు

**అమరావతి,మార్చి12(శ్రీచక్ర) :**
బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల్లో ఓఎన్జీసీ పైపులైను కారణంగా ఉపాధి కోల్పోయిన 23,459 కుటుంబాలకు ఐదో విడతగా రూ.161.86 కోట్లను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమచేశారు. దాంతో ఇప్పటివరకూ ఐదు విడతల్లో రూ.647.44 కోట్లను సీఎం జగన్ ప్రభుత్వం మత్స్యకారుల ఖాతాల్లో జమ చేసినట్లయ్యింది. మత్స్యకారు లకు పరిహారం జమ చేసే కార్యక్రమంలో సీఎం జగన్ మాట్లాడుతూ.. మత్స్యకారులను ఆదుకునే విషయంలో ఓఎన్జీసీ ప్రోయాక్టివ్‌గా పనిచేస్తోందన్నారు. ఒక్కో మత్స్యకార కుటుంబానికి నెలకు రూ.11,500 చొప్పున అందిస్తున్నాం అన్నారు. మత్స్యకారు కుటుంబాలకు నష్టం జరగకూడదనే ఈ అడుగులు వేస్తున్నాం అన్నారు.

2

# తప్పుడు సమాచార వ్యాప్తికి అడ్డుకట్ట

- గూగుల్‌తో జతకట్టిన ఎన్నికల సంఘం

2




# సిఎం రేవంత్ రంజాన్ మాస శుభాకాంక్షలు

**హైదరాబాద్, మార్చి12(శ్రీచక్ర) :**



రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సిఎంఓ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. రంజాన్ మాసం ఆదర్శవంతమైన జీవనానికి ప్రేరణనిస్తుందని తెలిపారు. ముస్లిం సోదరులు రంజాన్ మాస వేడుకలను సుఖసంతోషాలతో జరుపుకోవాలని, ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని ఆకాంక్షించారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని, వారి సంక్షేమానికి అవసరమైన నిధులు కేటాయించి, వారి అభ్యున్నతికి తోడ్పడే కార్యక్రమాలు అమలు చేస్తామన్నారు. రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో జరిపే ఉపవాస దీక్షలు, ప్రత్యేక ప్రార్థనలతో ప్రజల మధ్య శాంతి, సామరస్య భావనలు వెల్లివిరుస్తాయని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# హర్యానాలో రాజకీయ చదరంగం

- సిఎం పదవికి మనోహర్ లాల్ ఖట్టర్ రాజీనామా


**చండీఘడ్, మార్చి12(శ్రీచక్ర):**

సార్వత్రిక ఎన్నికల ముంగిట హరియాణాలో అనూహ్య రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. తాజాగా కీలక రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. బీజేపీ నేత మనోహర్ లాల్ ఖట్టర్ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. మంగళవారం ఉదయం రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయను కలిసిన అనంతరం రాజీనామా చేశారు. ఆయన బాటలోనే క్యాబినెట్ మంత్రులు కూడా తమ పదవులకు రాజీనామాలు చేశారు. ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న దుశ్యంత్ చౌతాలా సారధ్యంలోని జేజేపీతో లోక్‌సభ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు విషయంలో విభేదాలు రావడం ఈ పరిస్థితికి కారణమైంది. కాగా కొన్ని రోజులుగా కూటమిలో చీలికలు వచ్చే అవకాశం ఉందంటూ కథనాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. హర్యానా అసెంబ్లీలో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలు ఉండగా 40 మంది ఎమ్మెల్యేలున్న బీజేపీ అతిపెద్ద పార్టీగా ఉంది. స్వతంత్ర ఎమ్మెల్యేల తో కలిసి తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చునని బీజేపీ విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. కాగా గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత దుశ్యంత్ చౌతాలా నేతృత్వంలోని జేజేపీతో బీజేపీ పొత్తు కుదుర్చుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఎంపీ సీట్ల విషయంలో బీజేపీ, జేజేపీ (జననాయక్ జనతా పార్టీ) కూటమిలో ఇబ్బందులు తలెత్తడంతో ఖట్టర్ పదవి నుంచి తప్పుకొన్నారు. ఈ క్రమంలో అసెంబ్లీలో సంపూర్ణ మెజార్టీ ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. వెంటనే కొత్త ముఖ్యమంత్రిని ఎన్నుకోనున్నారు. బీజేపీఎల్పీ సమావేశం నిర్వహించి తదుపరి సీఎం అభ్యర్థిపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. రేసులో నయబ్ సైనీ ఉన్నట్లు సమాచారం. తాజా పరిణామాలతో ఇండిపెండెంట్ ఎమ్మెల్యేల తో బీజేపీ రాష్ట్రంలో సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని భావిస్తోంది. హరియాణా అసెంబ్లీలో 90 స్థానాలుండగా సర్కారు ఏర్పాటుకు 46 సీట్లు అవసరం. 2019 అసెంబ్లీ ఎన్నికల తర్వాత బీజేపీకి మెజారిటీ తక్కువగా రావడంతో జననాయర్ జనతా పార్టీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. బీజేపీకి 41, జేజేపీకి 10, కాంగ్రెస్ కు 30 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. దీంతో పాటు బీజేపీకి ఆరుగురు స్వతంత్రులు, ఒక హర్యానా లోఖిత్ పార్టీ ఎమ్మెల్యే గోపాల్ కందా మద్దతు కూడా ఉంది. దీంతో జేజేపీ విడిపోయిన తర్వాత కూడా బీజేపీకి 48 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంటుందని లెక్క తేలుతోంది.




# తెలంగాణ ఆర్టీసీలో.. కొత్తగా 25 ఎలక్ట్రిక్ బస్సులు

- నెక్లెస్ రోడ్డులో ప్రారంభించిన భట్టి
- ఆర్టీసీ బలోపేతంతో పాటు, రక్షణకు చర్యలు



2

# ఆధార్ ఉచిత అప్‌డేట్ నమోదు

**గడువు మరో 3 నెలలు పొడిగింపు**

**న్యూఢిల్లీ, మార్చి12(శ్రీచక్ర) :**

ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు కేంద్రం ఇచ్చిన గడువు మార్చి 14తో ముగియనుండడంతో 'భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ' కీలక నిర్ణయం తీసుకుంది. ఆధార్ ఉచిత అప్‌డేట్‌కు మరో మూడు నెలలు గడువు ఇస్తున్నట్టు వెల్లడించింది. ఈ మేరకు ఉడాయ్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. దీంతో జూన్ 14 వరకు ఉచితంగా ఆధార్‌లో మార్పులు చేసుకోవచ్చు. తొలుత 2023 మార్చి15 వరకు ఉన్న గడువును డిసెంబరు 14 వరకు పొడిగించింది. తర్వాత 2024 మార్చి 14 వరకు అప్‌డేట్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. తాజాగా మరోసారి గడువు తేదీని పొడిగించింది. ఆధార్ అప్‌డేట్ కోసం ప్రజల నుంచి విశేష స్పందన వస్తుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉడాయ్ ఓ ప్రకటనలో పేర్కొంది. ఆధార్ తీసుకుని పదేళ్లు పూర్తయిన వారు తమ డెమోగ్రఫిక్ వివరాలు అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం ఉడాయ్ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయ్యి లేటెస్ట్ గుర్తింపు కార్డు, అడ్రస్ వివరాలను సబ్మిట్ చేయాలి. రేషన్ కార్డు, ఓటర్ ఐడీ, కిసాన్ ఫొటో పాస్‌బుక్, పాస్‌పోర్ట్ వంటివి గుర్తింపు, చిరునామా రెండింటికీ ధ్రువీకరణ పత్రాలుగా వినియోగించుకోవచ్చు. టీసీ, మార్క్‌షీట్, పాన్/ఇ-ప్యాన్, డ్రైవింగ్ లైసెన్స్ వంటివి గుర్తింపు ధ్రువీకరణ పత్రంగా ఉపయోగపడతాయని తెలిపింది. విద్యుత్, నీటి, గ్యాస్, టెలిఫోన్ బిల్లులను చిరునామా ధ్రువీకరణ పత్రంగా వినియోగించ్చుకోవచ్చని ఉడాయ్ పేర్కొంది. ఉచిత సేవలు 'మై ఆధార్' పోర్టల్ ద్వారా మాత్రమే అందుబాటులో ఉంటాయని తెలిపింది.



# తప్పుడు సమాచార వ్యాప్తికి అడ్డుకట్ట

**గూగుల్‌తో జతకట్టిన ఎన్నికల సంఘం**

**న్యూఢిల్లీ, మార్చి12(శ్రీచక్ర):**

సార్వత్రిక ఎన్నికల వేళ కేంద్ర ఎన్నికల సంఘంతో గూగుల్ జట్టు కట్టింది. తప్పుడు సమాచార వ్యాప్తిని అడ్డుకునేందుకు కొన్ని చర్యలు చేపట్టింది. అధీకృత సమాచారం మాత్రమే ప్రజల్లోకి వెళ్లేలా చూడడంతో పాటు ఏఐని వినియోగించి రూపొందించే వీడియోలకు లేబుల్ వేయాలని నిర్ణయించింది. ఎన్నికల్లో పారదర్శకత కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు గూగుల్ తన బ్లాగ్ పోస్ట్‌లో పేర్కొంది. ఓటరుగా పేరు ఎలా నమోదు చేసుకోవాలి? ఎలా ఓటు వేయాలి? వంటి సమాచారాన్ని సులువుగా తెలుసుకోవడం కోసం ఈసీతో జట్టు కట్టినట్లు గూగుల్ తెలిపింది. ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఈ సమాచారం లభిస్తుందని పేర్కొంది. ఏఐని వినియోగించి రూపొందించే కంటెంట్‌ను గుర్తించడం సులభతరం చేసినట్లు గూగుల్ తెలిపింది. డీప్‌ఫేక్, మార్ఫింగ్ చేసిన మీడియాను కట్టడి చేసినట్లు పేర్కొంది. యూట్యూబ్‌లోని ఏఐ ఫీచర్లతో క్రియేట్ చేసిన కంటెంట్‌కు ఇప్పటికే లేబుల్ వేయడం ప్రారంభించామని వెల్లడించింది. గూగుల్‌కు చెందిన ఏఐ జెమినిపై విమర్శల నేపథ్యంలో గూగుల్ మరో నిర్ణయం తీసుకుంది. ఎన్నికలకు సంబంధించిన సమాచారం ఇవ్వకుండా గూగుల్ ఆంక్షలు విధించింది. యూట్యూబ్, గూగుల్ సెర్చ్‌లో ఎన్నికలకు సంబంధించిన వార్తలు, సమాచారం కూడా అధీకృత వేదికల నుంచే డిస్‌ప్లే అయ్యేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. ఎన్నికల వ్యవస్థను ప్రభావితం చేసే తప్పుడు సమాచారం, హింసను ప్రేరేపించేవి, విద్వేష వ్యాఖ్యల విషయంలో విధానాలు రూపొందించినట్లు పేర్కొంది. పాలసీకి వ్యతిరేకంగా ఉన్న కంటెంట్‌ను తొలగించేందుకు గానూ మనుషులతో పాటు మెషిన్ లెర్నింగ్‌ను కూడా వినియోగించనున్నట్లు తెలిపింది. ఎన్నికలకు సంబంధించిన ప్రకటనల మీదా కఠిన నిబంధనలు అమలు చేయనున్నట్లు గూగుల్ తన బ్లాగ్ పోస్ట్‌లో పేర్కొంది.

# తెలంగాణ ఆర్టీసీలో కొత్తగా 25 ఎలక్ట్రిక్ బస్సులు

- **నెక్లెస్ రోడ్డులో ప్రారంభించిన భట్టి**
- **ఆర్టీసీ బలోపేతంతో పాటు, రక్షణకు చర్యలు**




**హైదరాబాద్,మార్చి12(శ్రీచక్ర) :**

రాష్ట్రంలో టీఎస్‌ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి వచ్చేశాయి. మంగళవారం నాడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... 25 ఎలక్ట్రిక్ బస్సులను ఈరోజు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. గతంలో ఆర్టీసీ సిబ్బంది జీతాల కోసం ఇబ్బంది పడేవారని.. ఆర్టీసీ ఆస్తులను కోల్పోతుందనే ఆందోళన ఉండేదన్నారు. ఆర్టీసీ కార్మికులకు భావ ప్రకటన స్వేచ్ఛ ఉండేది కాదన్నారు. రాష్ట్రంలో సింగరేణి, ఆర్టీసీ సంస్థల్లోనే వేల సంఖ్యలో ఉద్యోగులు ఉంటారని డిప్యూటీ సీఎం అన్నారు. టీఎస్‌ఆర్టీసీ అభివృద్ధికి ప్రభుత్వ సహాయం అందుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వరంగ సంస్థలను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడు కుంటుందన్నారు. మహాలక్ష్మిగా కీర్తించే మహిళలు గౌరవంగా బస్సులో ప్రయాణిస్తున్నారన్నారు. మహిళల టికెట్ డబ్బులను ప్రభుత్వమే ఇస్తుందని తెలిపారు. ఒక కార్మికుడిలా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాలను మూడు నెలల్లోనే అమలు చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఆర్టీసీ ఎండీ సజ్జనార్, ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ విజయారెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందించేందుకు సరికొత్త బస్సులను అందుబాటులోకి తెస్తోంది. సంస్థ కొత్తగా 22 ఎలక్ట్రిక్ బస్సులను తీసుకొచ్చింది. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ జెండా ఊపి ప్రారంభించారు. పాత మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల స్థానంలో 5వందల బస్సులు అందుబాటులోకి రానున్నాయి. అద్దె ప్రతిపాదికన తీసుకుంటున్న 5వందల ఎయిర్ కండిషన్డ్ బస్సులు...ఆగస్టు నాటికి ప్రయాణికులకు సేవలు అందించనున్నాయి. ఛార్జింగ్ కోసం బీహెచ్‌ఈఎల్, మియాపూర్, కంటోన్మెంట్, హెచ్‌సీయూ, రాణిగంజ్ డిపోల్లో 33 కేవీ పవర్ లైన్లను ఆర్టీసీ తీసుకుంది. నగరంలోని అన్ని రూట్లలోనూ ఏసీ బస్సులు నడవనున్నాయి. మరోవైపు ఆర్టీసీ సొంతంగా...565 డీజిల్ బస్సులు సమకూర్చుకోవాలని నిర్ణయించింది. 300 మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు, 140 ఆర్డినరీ బస్సులు, 125 మెట్రో డీలక్స్‌లు ఉండనున్నాయి. ఈ బస్సులన్నింటిలో మహిళలు ఉచిత ప్రయాణించవచ్చు. ఇప్పటికే ఫిబ్రవరి నెలలో 100 కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. ఇందులో మహాలక్ష్మి పథకం కోసం 90 ఎక్స్‌ప్రెస్ బస్సులను కేటాయించామన్నారు. హైదరాబాద్--శ్రీశైలం మార్గంలో తొలిసారి 10 ఏసీ రాజధాని సర్వీసులను నడుపుతున్నామన్న ఆయన, ఆర్టీసీ చాలా ఆరోగ్యంగా ఉందని, దానికి కారణం ప్రభుత్వమేనని కొనయాడారు. ఆర్టీసీ ఉద్యోగులు ఏడేళ్లుగా ఎదురు చూస్తున్న 21 శాతం ఫిట్ మెంట్ ప్రకటించినందుకు సీఎం, డిప్యూటి సీఎం, మంత్రులకి సజ్జనార్ ధన్యవాదాలు చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికే చాలా కొత్త బస్సులు విడుదల చేసిందన్న ఆర్టీసీ ఎండీ, ఇప్పుడు మరో 22 కాలుష్యరహిత బస్సులు ప్రవేశపెట్టడం సంతోషంగా ఉందన్నారు. కొత్త ప్రారంభించిన ఎలక్ట్రికల్ నాన్ ఏసీ బస్సులు మహలక్ష్మి పథకానికి అనుసందానం చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తుండటంతో...ఆర్టీసీ బస్సులు అన్ని కిక్కిరిసిపోతున్నాయి.

# ఓఎన్జీసీ పైపులతో ఉపాధి పోయిన వారికి సాయం

- **23,459 మత్స్యకార కుటుంబాలకు రూ.161.86 కోట్లు**
- **మత్స్యకారుల కాతాల్లో జమచేసిన సీఎం జగన్**
- **గతంతో పోలిస్తే మత్స్యకారులకు ఎన్నో రెట్ల మేలు**

**అమరావతి,మార్చి12(శ్రీచక్ర) :**

బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల్లో ఓఎన్జీసీ పైపులైను కారణంగా ఉపాధి కోల్పోయిన 23,459 కుటుంబాలకు ఐదో విడతగా రూ.161.86 కోట్లను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమచేశారు. దాంతో ఇప్పటివరకూ ఐదు విడతల్లో రూ.647.44 కోట్లను సీఎం జగన్ ప్రభుత్వం మత్స్యకారుల ఖాతాల్లో జమ చేసినట్లయ్యింది. మత్స్యకారు లకు పరిహారం జమ చేసే కార్యక్రమంలో సీఎం జగన్ మాట్లాడుతూ.. మత్స్యకారులను ఆదుకునే విషయంలో ఓఎన్జీసీ ప్రోయాక్టివ్‌గా పనిచేస్తోందన్నారు. ఒక్కో మత్స్యకార కుటుంబానికి నెలకు రూ.11,500 చొప్పున అందిస్తున్నాం అన్నారు. మత్స్యకారు కుటుంబాలకు నష్టం జరగకూడదనే ఈ అడుగులు వేస్తున్నాం అన్నారు. ఎమ్మెల్యే సతీష్ క్రమం తప్పకుండా డబ్బు విడుదలకు ఒత్తిడి తీసుకువస్తూనే ఉన్నారు. అధికారులు కూడా చొరవగా ముందుకు అడుగులు వేసి మత్స్యకారులను ఆదుకోవడానికి చర్యలు తీసుకున్నారు. త్స్యకారులకు అందించే ఈ సహాయం ఐదోవిడత సహాయం అన్నారు. దాదాపు రూ.162 కోట్లు అందిస్తున్నాం. బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమచేస్తున్నాం. ఇప్పటివరకూ రూ.644 కోట్లు ఇచ్చాం

ఉపాధి కోల్పోయిన వీరందరికీ కూడా మంచి చేస్తున్నాం. 2012కు సంబంధించి రూ.8 కోట్లు జీఎస్పీసీ ఇవ్వాల్సి ఉందన్నారు. కానీ అప్పటి చంద్రబాబు ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. మనం అధికారంలోకి వచ్చిన మొదటి ఆరు నెలల్లో మత్స్యకారులకు మేలు చేస్తూ 78 కోట్లు 16 వేలకుపైగా మత్స్యకార కుటుంబాలకు ఇచ్చాం. మత్స్యకారులకు తోడుగా ఉండే విషయంలో రాష్ట్రప్రభుత్వం అండగా ఉంటుందనే భరోసాను అధికారంలోకి వచ్చిన నాటినుంచి కల్పిస్తూనే ఉన్నాం. 1.07 లక్షల కుటుంబాలకు ఈ ఐదేళ్లలో మత్స్యకార భరోసాగా అందించిన సహాయం రూ.538 కోట్లు అందించాం. వేట నిషేధ సమయంలో వారికి సహాయాన్ని అందించాం. ఈ ప్రభుత్వం రాకముందు చంద్రబాబు హయాంలో ఐదేళ్లకాలంలో మత్స్యకార సోదరులకు ఇచ్చింది కేవలం రూ.104 కోట్లు మాత్రమేనని అన్నారు. రూ.4వేల నుంచి రూ.10వేలకు పెంచి ఒక్కో కుటుంబానికి అందిస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలోనూ మత్స్యకారులకు ఇంత సహాయం అందించడం లేదు. తంలో డీజిలుపై లీటరు మీద రూ.6లు సబ్సిడీ ఇస్తే, మనం రూ.9లకు పెంచాం గతంలో ఆ సబ్సిడీ ఎప్పుడు ఇస్తారో తెలిసేది కాదు, ఇప్పుడు డీజిలు పోయించుకున్నప్పుడే సబ్సిడీ ఇస్తున్నాం అన్నారు. ఈ విషయంలో గొప్ప విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చాం. దాదాపు 20 వేల బోట్లకు రూ.130 కోట్లుకు పైగా సబ్సిడీ ఇచ్చాం. వేటకు వెళ్తే మత్స్యకారులు మరణిస్తే.. ఎక్స్‌గ్రేషియాను రూ.10 లక్షలకు పెంచి ఇస్తున్నాం. గతంలో ఎక్స్‌గ్రేషియా ఎప్పుడు వచ్చేదో తెలిసేది కాదని సిఎం జగన్ అన్నారు.అలాగే నిర్ణీత కాలంలో ఈ డబ్బు అందేలా చేస్తున్నాం అన్నారు. 75 కుటుంబాలకు ఇప్పటివరకూ సహాయాన్ని అందించాం. ఈమూడు కార్యక్రమాలే కాకుండా.. డ్రిల్లింగ్ కారణంగా నష్టపోయిన మత్స్యకారులకు ఉపాధి ఇస్తున్నాం అన్నారు. అలాగే ఆక్వా రైతులకు రూపాయిన్నరకే విద్యుత్ సబ్సిడీని అందిస్తున్నాం అన్నారు. దాదాపుగా రూ.3500 కోట్లు సబ్సిడీగా ఇచ్చాం. ఈ ఆరు పథకలు రూ.4913 కోట్లు అందించాం. ఇవికాకుండా నవరత్నాలు ద్వారా అందిస్తున్న సహాయం అదనం అన్నారు. తమ కాళ్లమీద తాము నిలబడాలనే ఉద్దేశంతో ప్రతి యాభై కిలోమీటర్లకు ఒక పోర్టు కాని, ఫిషింగ్ హార్బర్ లేదా, ల్యాండింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాం. 10 హార్బర్లు, 6 ల్యాండింగ్ సెంటర్లు, 4 పోర్టులు వాయు వేగంతో నిర్మాణం చేస్తున్నాం. తీరంవెంబడి మౌలిక సదుపాయాలను గణనీయంగా మెరుగుపరిచాం. బ్లూ ఎకనామిని పెంచేలా చర్యలు తీసుకున్నాం అన్నారు. జువ్వలదిన్నె వద్ద నేరుగా ప్రారంభానికి నిర్ణయించాం. ప్రభుత్వం తీసుకున్న చర్యలు కారణంగా మత్స్యకారులు ఏవిధంగా లబ్ది పొందుతున్నారో తెలియాలనే ఉద్దేశంతో నేనే స్వయంగా ఆ హార్బర్‌ను ప్రారంభిస్తాను అన్నారు. దీంతో ఇవ్వాళ్టి కార్యక్రమాన్ని వాయిదా వేశాం. సముద్రాన్ని ఆధారంగా చేసుకొని చేపల వేట సాగించే రాష్ట్ర మత్స్యకారుల స్థితిగతులు పూర్తిగా మారిపోనున్నాయి. చేపల వేటకు పొరుగు రాష్ట్రాలకు వెళ్లే అవసరం లేకుండా స్థానికంగానే వేట కొనసాగించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో రూ.3,793 కోట్లతో నిర్మిస్తున్న పది ఫిషింగ్ హార్బర్లు, ఆరు ఫిష్ ల్యాండ్‌సెంటర్లలో మొదటిది అందుబాటులోకి వచ్చింది. నెల్లూరు జిల్లా బోగోలు మండలం జువ్వలదిన్నె వద్ద రూ.289 కోట్లతో నిర్మించిన ఫిషింగ్ హార్బర్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ త్వరలోనే ప్రారంభించ నున్నారు. ఈ హార్బరు ద్వారా 25,000 మత్స్యకార కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుంది.1250 మోటరైజ్డ్, మెకనైజ్డ్ బోట్లు నిలిపేలా ఈ హార్బర్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దారు. ఈ హార్బర్ ద్వారా ఏటా 41,250 టన్నుల మత్స్య సంపద అదనంగా అందుబాటులోకి వస్తుంది. హార్బర్‌లోనే కోల్డ్ చైన్, ఐస్‌ప్లాంటు, చిల్ రూమ్ వంటి మౌలిక వసతులు, బోట్ రిపేర్ వర్క్‌షాపులు, గేర్‌షెడ్‌లు, నెట్ మెండింగ్ షెడ్లు వంటి సౌకర్యాలు ఉన్నాయి. ఈ ఫిషింగ్ హార్బర్లతో పాటు రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చే విధంగా రూ.16,000 కోట్లతో చేపట్టిన నాలుగు పోర్టుల నిర్మాణ పనులు అత్యంత వేగంగా సాగుతున్నాయి. ఈ పోర్టుల నిర్మాణంతో పెద్ద ఎత్తున ఉపాధి, తక్కువ రవాణా వ్యయంతో ఎగుమతులు చేసుకునే అవకాశం వస్తుంది.

# గీతాంజలి మృతికి టీడీపీ, జనసేన ట్రోల్సే కారణం

- **మండిపడ్డ హోంమంత్రి తానేటి వనిత చర్యలు తప్పవని హెచ్చరిక**

**అమరావతి,మార్చి12(శ్రీచక్ర) :**



గీతాంజలి మృతికి టీడీపీ, జనసేన కార్యకర్తల ట్రోల్సే కారణమని హోంమంత్రి తానేటి వనిత అన్నారు. ఇప్పటికే ప్రాథమిక సమాచారాన్ని సేకరిచామని తెలిపారు. కొంతమంది వ్యక్తుల సోషల్ మీడియా అకౌంట్స్‌పై నిఘా పెట్టామని చెప్పారు. గీతాంజలి ఎలాంటి రాజకీయాలు మాట్లాడలేదని..సీఎం జగన్ వల్ల తన కుటుంబానికి జరిగిన మేలు గురించే మాట్లాడిందని తెలిపారు. అలాంటి సాధారణ గృహిణి మీద కూడా ట్రోల్స్ వేసి ఆత్మహత్య చేసుకునేలా చేశారని విమర్శించారు. గీతాంజలి మృతికి కారణమైన ఎవరినీ వదిలేది లేదని అన్నారు. ఈ ఘటనపై ఇప్పటికే కేసు నమోదు చేశామని, దోషుల సంగతి తేల్చుతామని చెప్పారు. మరో మహిళపై ఇలాంటివి జరగకుండా చర్యలు చేపడతామని తెలిపారు. గీతాంజలి కుటుంబానికి రూ.20 లక్షలు పరిహారం ప్రకటించినట్లు పేర్కొన్నారు. టీడీపీ, జనసేన శ్రేణులు గీతాంజలిపై దారుణంగా మాట్లాడారని మంత్రి రోజా పేర్కొన్నారు. గీతాంజలిపై అమానుషంగా మాట్లాడిన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. ఐటీడీపీ, జనసేన హద్దుల్లో ఉంటే బాగుంటుందని హితవు పలికారు. మహిళలు ఘాటుగా స్పందించి పచ్చపార్టీలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. గీతాంజలి మరణం చాలా బాధాకరమని బొత్స ఝాన్సీ ఆవేదన వ్యక్తం చేశారు. గీతాంజలిని ప్రతిపక్షాలు వేధించడం దుర్మార్గ చర్య అని మండిపడ్డారు. ఆమె మరణానికి టీడీపీ, జనసేన వేధింపులే కారణమని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీల తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. గీతాంజలి మృతికి కారణమైన వారికి కఠిన శిక్ష పడాలని కోరారు. గీతాంజలి మృతి చాలా దురదృష్టకరమని మహిళా కమిషన్ మాజీ ఛైర్మన్ వాసిరెడ్డి పద్మ అన్నారు. గీతాంజలి ఘటనను ముఖ్యమంత్రి దృష్టి తీసుకెళ్లినట్లు చెప్పారు. గీతాంజలి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. సోషల్ మీడియా సైకోలను విడిచిపెట్టకూడదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గీతాంజలి మృతిపై చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు స్పందించాలని డిమాండ్ చేశారు. టీడీపీ,జనసేన కార్యకర్తల వేధింపులను ప్రభుత్వం, మహిళాలోకం సీరియస్‌గా తీసుకుంటుందన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి పొందిన మేలును చెప్పడమే గీతాంజలి చేసిన తప్పా అని అన్నారు. గీతాంజలి మృతికి ప్రధాన కారణమైన అజయ్ సజ్జాను విడిచిపెట్టకూడదని అన్నారు విజయవాడ డిప్యూటీ మేయర్ శైలజారెడ్డి. అజయ్ సజ్జాను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గీతాంజలిని సోషల్ మీడియాలో వేధించి చనిపోయేలా చేశారని మండిపడ్డారు. మహిళలకు మంచి జరుగుతుంటే చంద్రబాబు, టీడీపీ వాళ్లు తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు.

# హర్యానా కొత్త సీఎంగా నయాబ్ సింగ్ సైనీ

- **ఎంపిక చేసిన బిజెపి అదిష్టానం**
- **అభినందించిన బిజెపి శ్రేణులు**

**చండీఘడ్,మార్చి12(శ్రీచక్ర):**



హర్యానాలో బీజేపీ సీనియర్ నేత, సీఎం మనోహర్ లాల్ ఖట్టర్ రాజీనామా నేపథ్యంలో కొత్త సీఎంకు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా పార్టీ నుంచి వెలువడింది. హర్యానా కొత్త సీఎంగా నయాబ్ సింగ్ సైనీని ఎంపిక చేసినట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో సైనీ సాయంత్రం 5 గంటలకు హర్యానా సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నయాబ్ సింగ్ సైనీ ప్రస్తుతం హర్యానా బీజేపీ అధ్యక్షుడు, కురుక్షేత్ర లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఎంపీగా ఉన్నారు. సైనీ జనవరి 25, 1970న అంబాలాలోని చిన్న గ్రామమైన మిజాపూర్ మజ్రాలో కుటుంబంలో జన్మించారు. ఆయన ముజఫర్‌పూర్‌లో బి.ఆర్. అంబేద్కర్ బీహార్ విశ్వవిద్యాలయం నుంచి. బీఏ, ఎల్‌ఎల్‌బీ డిగ్రీలు పొందారు. అతను రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌లో కూడా గతంలో చేరారు. ఆ తర్వాత అతను మనోహర్ లాల్ ఖట్టర్‌ను కలుసుకుని, అతనిచే ప్రభావితమయ్యారు. ఆ తర్వాత అతను బీజేపీలో చేరి అంబాలా కంటోన్మెంట్‌లో అధ్యక్షుడితో సహా పార్టీలో అనేక పదవుల్లో పనిచేశారు. నయాబ్ సింగ్ సైనీకి 1996 నుంచి బీజేపీతో అనుబంధం ఉంది. 2002లో భారతీయ జనతా పార్టీ యువమోర్చా, అంబాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2005లో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. 2009లో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా హర్యానా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. సైనీ 2010లో నారాయణ్ గఢ్ నుంచి మొదటిసారి ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత 2014లో ఈ ప్రాంతం నుంచి ఎమ్మెల్యే అయ్యారు. ఆ క్రమంలోనే 2015లో మనోహర్ లాల్ ఖట్టర్ ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. 2019లో కురుక్షేత్ర స్థానం నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి నిర్మల్ సింగ్‌పై 3.85 లక్షల ఓట్లతో విజయం సాధించారు. మనోహర్ లాల్ ఖట్టర్‌కు సైనీ అత్యంత సన్నిహితుడు. బీజేపీ సీనియర్ నేత మనోహర్ లాల్ ఖట్టర్ సీఎం పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఆయనతో పాటు మొత్తం క్యాబినెట్ రాజీనామా చేసింది. శాసనసభాపక్ష నేతగా నయాబ్ సింగ్ సైనీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే సుభాష్ సుధా తెలిపారు. సైనీ పేరును ప్రతిపాదించగా, ఆ మీటింగ్ నుంచి అనిల్ విజ్ వెళ్లిపోయారు. కొత్త క్యాబినెట్‌లో ఆయనకు మంత్రి పదవి దక్కడం అనుమానంగానే ఉన్నది. కేంద్రమంత్రి అర్జున్ ముండా పరిశీలకుడిగా వచ్చారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి





● జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

**కర్నూలు, మార్చి, 12(శ్రీచక్ర):**

జాతీయ న్యాయ విశ్వ విద్యాలయం శంకు స్థాపనకు విచ్చేయనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేలా బార్ అసోసియేషన్ సభ్యులు సహాయ సహకారాలు అందజేయాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పేర్కొన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ న్యాయ విశ్వ విద్యాలయం శంకుస్థాపనకు విచేయనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రాక సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులతో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ ఈ నెల 14వ తేది రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్నాథగట్టు ప్రాంతంలో ఉన్న జాతీయ న్యాయ విశ్వ విద్యాలయం శంకుస్థాపనకు విచ్చేయనున్నారన్నారు.. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో ఉన్న ట్రిబ్యునల్స్, జ్యూడిషియల్ అధికారుల వివరాలను బార్ అసోసియేషన్ సభ్యులను జేసీ అడిగి తెలుసుకొన్నారు. వారికి జిల్లా యంత్రాంగం నుంచి ఆహ్వానం అందేలా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చే న్యాయవాదులు తప్పనిసరిగా స్టైస్ కోట్ వేసుకొని రావాలన్నారు. అదే విధంగా న్యాయ విద్యార్థులు వైట్ యూనిఫాంలో వచ్చేలా చూడాలని బార్ అసోసియేషన్ సభ్యులకు సూచించారు. లా నేస్తం లబ్ధిదారులు హాజరయ్యేందుకు వారి జాబితాను కూడా సేకరించాలని జాయింట్ కలెక్టర్ డిఆర్ఓను సూచించారు. కర్నూలు, ఆదోని, ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు నియోజకవర్గాలకు సంబంధించి ఎంత మంది శంకుస్థాపన కార్యక్రమానికి వస్తారు అనేది ఈ రోజు సాయంత్రం లోపు వివరాలను మున్సిపల్ కమీషనర్ కు, డిఆర్ఓకు ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ బార్ అసోసియేషన్ సభ్యులకు తెలియజేశారు. మున్సిపల్ కమీషనర్ భార్గవ తేజ మాట్లాడుతూ జాతీయ న్యాయ విశ్వ విద్యాలయం శంకుస్థాపనకు కార్యక్రమానికి వచ్చే న్యాయవాదుల కోసం ఉ.8.గం.లకు ఎస్టీబిసి కళాశాల మైదానంలో బస్సు ఏర్పాటు చేయడంతో పాటు, ఆదోని, ఎమ్మిగనూరు నుంచి బస్సులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ మధుసూదన్ రావు, డిటిసి శ్రీధర్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఆర్.ఆనందరావు, కర్నూలు బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి.నాగభూషణ నాయుడు, బార్ అసోసియేషన్ సెక్రెటరీ లక్ష్మణ్, ఆదోని, ఆలూరు, ఎమ్మిగనూరు బార్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ



**కర్నూలు, మార్చి 12(శ్రీచక్ర):**

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి కర్నూలు నగర సమీపంలోని జగన్నాథ గట్టుపై ఈనెల 14 వ తేదీన జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్న సందర్భంగా మంగళవారం ఓర్వకల్లు ఎయిర్ పోర్టు, హెలిపాడ్, సభాస్థలి వద్ద ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన , ఎస్పీ కృష్ణ కాంత్ పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హెలి ప్యాడ్ వద్ద ముఖ్యమంత్రిని కలవడానికి వచ్చే ప్రముఖులకు టెంట్, వెహికల్ పార్కింగ్ తదితర ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు..అన్ని వైపులా బారికేడ్ నిర్మించాలని ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వేదిక ఎదురుగా దాదాపు 1000 మంది పైగా కూర్చునేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రీన్ రూము ఏర్పాటు చేయాలని సూచించారు . ముఖ్యమంత్రి సెక్యూరిటీ అధికారుల సూచనల మేరకు ప్రాంగణం మొత్తం ఔటర్ బారి కేడింగ్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే సభా ప్రాంగణంలో, హెలిపాడ్ ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జాతీయ న్యాయ విశ్వవిద్యాలయ ప్రాజెక్ట్ డైరెక్టర్ జయరాం రెడ్డి , సీఎం సెక్యూరిటీ అధికారి విశ్వనాథం , అడిషనల్ ఎస్పి గుమ్మడి నాగబాబు , డిఎంహెచ్వో రామ గిడ్డయ్య ,డి.ఎస్.పి విజయ్ శేఖర్ , ఆర్డిఓ శేషి రెడ్డి , కల్లూరు తహశీల్దార్ మునివేలు , విద్యుత్ శాఖ డీఈ సుబ్బన్న మరియు ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం





**పెద్దకడబూరు, మార్చి 12 (శ్రీచక్ర) :**

వైసీపీ 14వ ఆవిర్భావ దినోత్సవ మంగళవారం పెద్దకడబూరు గ్రామంలో వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఎంపీపీ శ్రీవిద్య, జెడ్పీటీసీ రాజేశ్వరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, సచివాలయ జేఏసీ కన్వీనర్ రవిచంద్రారెడ్డి, గ్రామ సర్పంచ్ రామాంజనేయులు మాజీ ఎంపీపీ రఘురామ్ మాట్లాడుతూ వైసీపీ సంక్షేమ పాలన దేశానికే ఆదర్శమని కొనియాడారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధన వైసీపీ ప్రభుత్వంతో సాకారమయిందని తెలిపారు.

**దొడ్డిమేకలలో కేక్ కట్ చేసి వైసీపీ శ్రేణులు సంబరాలు..**

దొడ్డిమేకల గ్రామంలో వైసీపీ 14వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ప్రదీప్ రెడ్డి కేక్ కట్ చేసి వైసీపీ నాయకులకు స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గజేంద్రరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, పూజారి ఈరన్న, శివరామిరెడ్డి, అర్లప్ప, ముక్కరన్న, శివరామిరెడ్డి, మహబలేశ్వర తదితరులు పాల్గొన్నారు.

## మిరపకు గిట్టుబాటు ధర లేక గుండెపోటుతో రైతు మృతి







**పెద్దకడబూరు, మార్చి 12 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంళం గ్రామానికి చెందిన రైతు కటికె ఖాదర్ (32) తాను పండించిన మిరప పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. దీంతో కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ తిక్కారెడ్డి తరుపున టీడీపీ నాయకులు వీరేష్ గౌడ్, శివ, చంద్రశేఖర్, హనుమంతు, సిద్ధప్ప, నరసప్ప, తిక్కయ్య, నాగప్ప, రవి, ఈరన్న మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. మట్టి ఖర్చులకు రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

**వైఎస్ఆర్ భీమా పంపిణీ..**

చిన్నతుంళంలో గుండెపోటుతో మృతి చెందిన కటికె ఖాదర్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎంపీటీసీ యల్లప్ప, వెల్ఫేర్ అసిస్టెంట్ పుణ్యావతి, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ బొడ్డన్న, వైసీపీ నాయకులు వీరేష్, మదిరె రాముడు, బ్రహ్మయ్య, వలి బాషా, గంగాధర్, నరశింహాచారి, వెంకటేష్ వైఎస్ఆర్ భీమా పథకం కింద తక్షణ సహాయంగా రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మిగిలిన మొత్తం రూ. 90 వేలు భార్య షాహిణీ బ్యాంకు ఖాతాకు జమ చేయనున్నట్లు మాజీ ఎంపీటీసీ యల్లప్ప స్పష్టం చేశారు. వైఎస్ఆర్ భీమా పథకం పేదలకు వరంలాంటిదని అన్నారు.

## వైసీపీ ప్రజల వద్దకే పాలన దేశానికే ఆదర్శం

**టీటీడీ సభ్యులు సీతారామరెడ్డి**

**పెద్దకడబూరు, మార్చి 12 (శ్రీచక్ర) :**



వైసీపీ ప్రభుత్వ ప్రజల వద్దకే పాలన దేశానికే ఆదర్శమని టీటీడీ పాలకమండలి సభ్యులు సీతారామిరెడ్డి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ప్రదీప్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం పెద్దకడబూరు మండల పరిధిలోని దొడ్డిమేకల, కల్లుకుంట, కంబలదిన్నె, నాగలాపురం, బసలదొడ్డి,, తారాపురం, చిన్నకడబూరు గ్రామాలలో గ్రామ సర్పంచులు చంద్రశేఖర్, ఇస్మాయిల్, తిమ్మక్క, చంద్రిక, బుడ్డ అంజినమ్మ, అనసూయమ్మ, లక్ష్మమ్మ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులను టీటీడీ సభ్యులు సీతారామిరెడ్డి, వైసీపీ యువనేత ప్రదీప్ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పురుషోత్తం రెడ్డి, ఎంపీపీ శ్రీవిద్య, జెడ్పీటీసీ రాజేశ్వరి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు చేశారు. దొడ్డిమేకలలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయం, కల్లుకుంటలో జలజీవన్ మిషన్ కింద రూ. 116.48 లక్షలతో నిర్మించిన ఓహెచ్ఎస్ఆర్, 8 లక్షలతో నిర్మించిన డ్రైనేజీ, సీసీ రోడ్డును, కంబలదిన్నెలో రూ. 20.80 లక్షలతో నిర్మించిన ఆర్బీకే, రూ. 20.90 లక్షలతో నిర్వహించిన ఎన్టీఆర్ హెల్త్ క్లీనిక్ సెంటర్ ను, నాగలాపురంలో 40 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయం, 20 లక్షలలో నిర్మించిన ఆర్బీకే భవనం, రూ. 26.50 లక్షలతో నిర్మించిన ఓహెచ్ఎస్ఆర్ ను, బసలదొడ్డిలో రూ. 42.91 లక్షలతో నిర్మించిన ఓహెచ్ఎస్ఆర్ ను, తారాపురంలో రూ. 50.38 లక్షల వ్యయంతో నిర్మించిన ఓహెచ్ఎస్ఆర్ ను, చిన్నకడబూరులో రూ. 30.64 లక్షలతో నిర్మించిన ఓహెచ్ఎస్ఆర్ రిబ్బెన్ కట్ చేసి అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్ సెంటర్లు దేశానికే ఆదర్శంగా నిలిచాయని ప్రశంసించారు. వీటి ద్వారా ప్రజల వద్దకే పాలన తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. వైసీపీ ప్రభుత్వం సంక్షేమ రాజ్యాన్ని తెచ్చిందని, పథకాల అమలులో మధ్య దళారీ వ్యవస్థ లేకుండా అవినీతిని పూర్తిగా నిర్మూలించారని తెలిపారు. సంక్షేమ పథకాలు పేదలకు అందాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని, మంత్రాలయం ఎమ్మెల్యేగా బాలనాగిరెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఆదరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్ బాబు, ఆర్ డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ ప్రభాకర్, ఏఓ వరప్రసాద్, ఏఈలు మల్లయ్య, సాయి కుమార్, సచివాలయ జేఏసీ కన్వీనర్ రవిచంద్రారెడ్డి, పెద్దకడబూరు గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, మాజీ ఎంపీపీ రఘురామ్, మాజీ ఎంపీటీసీ యల్లప్ప, నాయకులు పూజారి ఈరన్న, గజేంద్రరెడ్డి, భీమ్ సేనరావు కౌశిక్, శివరామిరెడ్డి, అర్లప్ప, ముక్కరన్న, నరసప్ప, అళ్లయ్య, మారెన్న, గోవిందు, హనుమంతరెడ్డి, శివరాం, లంకారెడ్డి, అంపయ్య, జాము మూకయ్య, నారాయణ, నాగరాజు, రామిరెడ్డి, కాంట్రాక్టర్ చేకూరి శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నేడే బాపురం క్షేత్ర ముఖ ద్వారం ప్రారంభం



**పెద్దకడబూరు, మార్చి 12 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని బాపురం గ్రామంలో వెలిసిన శ్రీ గంగాదేవి ఆలయం ముఖ ద్వారాన్ని చిన్నతుంళం గ్రామ క్రాస్ రోడ్డు వద్ద మాధవరం రహదారిలో పీఠాధిపతి శ్రీ బసలింగమ్మ అవ్వ ఆధ్వర్యంలో దాత రాయచూరుకు చెందిన భరత్ నిర్మించారు. బాపురం క్షేత్ర ముఖ ద్వారాన్ని బుధవారం శ్రీశ్రీశ్రీ గంగాదేవి ఆలయ పీఠాధిపతులు శ్రీ బసలింగమ్మ అవ్వ అమృత హస్తములచే ప్రారంభిస్తారని ఆలయ పెద్దలు మంగళవారం తెలిపారు. ముఖ ద్వారా ప్రారంభోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి దేవీ అనుగ్రహం పొందాలని కోరారు.

# కొత్తపల్లి పంచాయతీలో కాల్వల నిర్మాణానికి భూమి పూజ


- **ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**



**ప్రొద్దుటూరు, మార్చి 12 (శ్రీచక్ర) :**

కొత్తపల్లి పంచాయతీలో కాల్వల నిర్మాణానికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. మంగళవారం ఆయన కొత్తపల్లి పంచాయతీ వివేకానంద కాలనీలో కాల్వల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు లోని గత పాలకులు కొత్తపల్లి పంచాయతీలోని ప్రాంతాల అభివృద్ధిని విస్మరించారని, ప్రకాష్ నగర్, అమృతనగర్, వివేకానంద కాలనీ తదితర ప్రాంతాల్లో తానే అభివృద్ధి చేశానని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శేఖర్ యాదవ్, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం సహాయని చెక్కులు పంపిణీ వైసీపీ నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథరెడ్డి



**ప్రొద్దుటూరు, మార్చి 12, (శ్రీచక్ర):**

స్థానిక శ్రీరాములపేటలోని ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్ కార్యాలయంలో మంగళవారం ఇరువురు లబ్ధిదారులకు మంజూరైన సుమారు 4 లక్షల రూపాయల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను 11 వ వార్డు వైసిపి నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ఎంపీ అవినాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్యేపై అసత్యాలు మాట్లాడడం సరికాదు

- **మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి**

**ప్రొద్దుటూరు మార్చి (శ్రీచక్ర) :**



ఎమ్మెల్యే పై అసత్యాలు మాట్లాడడం సరికాదని మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ చైర్పర్సన్ చాంబర్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రొద్దుటూరు పురపాలక సంఘంలో జీతం తీసుకుంటూ ఎమ్మెల్యే రాచమల్లు నివాసంలో పనిచేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి చేసిన విమర్శలపై ఆయన ఘాటుగా స్పందించారు. వైసీపీ సోషల్ మీడియాలో పనిచేస్తున్న శివారెడ్డి మున్సిపల్ పరిధిలోని వాటర్ మోటార్ల దగ్గర పనిచేస్తున్నారని తెలిపారు వీరికి ఎనిమిది గంటలు ఒక సెప్ట ఉంటుందని అనంతరం సోషల్ మీడియాలో పనిచేస్తారని తెలుసుకోకపోవడం వరదకి చెల్లిందన్నారు మున్సిపల్ పరిధిలో ప్రతి ఉద్యోగికి బదిలీలకు అవకాశం ఉందని బదిలీలలో భాగంగా ప్రభావతి బదులుగా తన భర్త మున్సిపాలిటీలో పనిచేస్తున్నారన్నారు. నిజా నిజాలు తెలుసుకోకుండా ఎవరో మధ్యవర్తులు అందించిన సమాచారంతో ఎమ్మెల్యేను విమర్శించడం ఎంతవరకు సమంజసం ఉన్నారు. ముందుగా వరద 25 ఏళ్ల పాలనలో కామిశెట్టి డిగ్రీ పీజీ కాలేజీ లో పనిచేస్తున్న ఉద్యోగులను తన డ్రైవర్ గాను పి ఎల్ గాను పనిచేయుంచుకున్న ఘనత వరదకే దక్కుతుందన్నారు. ఇతరులను విమర్శించే ముందు తమ తప్పులు గుర్తు చేసుకోవాలని సూచించారు.

# ప్రాథమిక విద్యనుంచి ఉన్నత విద్యవరకు ఉచితంగా ఉచితంగా అందించాలి - ఎస్ఐఓ

**ప్రొద్దుటూరు, మార్చి12 (శ్రీచక్ర) :**




ప్రాథమిక విద్యనుంచి ఉన్నత విద్య వరకు ఉచితంగా ఉచితంగా అందిం చాలని స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు రోషన్ జమీరాఖాన్ డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్లో మంగళవారం విద్యార్థి మేనిఫెస్టోకు సంబంధించిన పోస్టర్లను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు విద్యార్థులందరికి అందు బాటులో ఉన్నత విద్య, నాణ్యమైన విద్యాబోధన, యువతకు ఉపాధి, ఉద్యోగ భద్రతలను మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాథమిక విద్యనుంచి ఉన్నత విద్యవరకు ఉచితంగా ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. నిబంధనలు లేకుండా ప్రతి పేద విద్యార్థికి ఉపకార వేతనాలు అందించాలని, పాఠశాలల విద్యార్థుల పాఠ్యాంశాల్లో ప్రాంతీయ భాషలకు ప్రోత్సాహం, రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో ఉర్దూ, అరబిక్ విభాగాలను క్రమబద్ధీకరించాలన్నారు. పరిశ్రమలు, ఐటిహబ్, సాఫ్ట్వేర్ శిక్షణా సంస్థలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎస్ఐఓ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ అలీమ్, మీడియా కార్యదర్శి హనీఫ్, పట్టణాధ్యక్షుడు ఆదిలాఖాన్ పాల్గొన్నారు.

# టిడిపి ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



**ప్రొద్దుటూరు, మార్చి 12 (శ్రీచక్ర) :**

రాష్ట్రానికి టిడిపి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని 80వ రోజు బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. బాబు షురిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 80వరోజు ప్రొద్దుటూరు పట్టణ పరిధిలోని టిబి రోడ్డు బొల్లవరం నుండి రాజీవ్ సర్కిల్ వరకు ఉన్న వాణిజ్యసముదాయాల నందు సైకిల్ గుర్తుకు ఓటేసి తెలుగుదేశంపార్టీని గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని అభ్యర్థించారు. మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, నాయకులు నంద్యాల కొండారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, యువనాయకులు బచ్చల వీరప్రతాప్, మాజీ కౌన్సిలర్ వద్దిబాలుడు, కాకుమాని ఆనంద్, యర్రన్న,తలారిపుల్లయ్య, పాములేటి నరసింహులు సోమా బాలయ్య తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు రాజుపాలెం మాజీ ఎంపిపి ధనిరెడ్డి రామచంద్రారెడ్డి మాజీ సర్పంచ్లు సాంబశివుడు అర్కటవేముల కృష్ణారెడ్డి వెలువలి ప్రతాపరెడ్డి జనసేన నాయకులు మంచి శివకుమార్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ స్ఫూర్తితో ప్రజాసేవలో కొనసాగుతాం

**- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**



**ప్రొద్దుటూరు, మార్చి 12, (శ్రీచక్ర) :**

సీఎం జగన్మోహన్ రెడ్డి స్ఫూర్తితో ప్రజాసేవలో కొనసాగడం చాలా అదృష్టం అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం వైసీపీ పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక మైదుకూరు రోడ్డు లోని దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధి, జగన్ పాలన దక్షత చూసి, తాము వైసీపీ ప్రభుత్వంలో భాగస్వామ్యం కావడం ఆనందంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, ఆప్కాబ్ ఛైర్మన్ మల్లెల ఝాన్సీ, ఎంపిపి శేఖర్ యాదవ్, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, జేసిఎస్ కన్వీనర్ కల్లూరు నాగేంద్ర రెడ్డి, వైసీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద, నాటక కళా పరిషత్ డైరెక్టర్ బండారు సూర్యనారాయణ, వైసీపీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరులో ఓలాలో సర్వీస్ సెంటర్ లేకుండా షోరూం

**ప్రొద్దుటూరు, మార్చి 12, (శ్రీచక్ర) :**



ప్రొద్దుటూరులో ఓలాలో సర్వీస్ సెంటర్ లేకుండా షోరూం పెట్టడం అన్యాయమని ప్రొద్దుటూరు వినియోగదారులు ప్రశ్నించారు. మంగళవారం వారు స్థానిక మైదుకూరు రోడ్డు లోని ఓలా షోరూమ్ వారిని కలిసి ప్రశ్నించారు. తాము గత 10 రోజుల క్రితం ఇక్కడ బైక్ కొనుగోలు చేశామని, చిన్న చిన్న సమస్యలు వచ్చిన కూడా ప్రొద్దుటూరు లో సర్వీస్ చేయడం లేదని, గత 4 రోజులుగా బైక్ షోరూం లో వున్నా ఇంత వరకు మరమ్మత్తులు చేయకుండ సర్వీస్ సెంటర్ లేదని ప్రస్తుతం చెప్పడం సరి కాదన్నారు. ప్రొద్దుటూరు ప్రజలు మరోసారి ఈ షోరూమ్ లో బైక్ కొని మోసపోరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో వినియోగదారులు ముజీబ్, అతావుల్లా, సనావుల్లా, అబూబాకర్ సిద్ధిఖ్, ఛోటూ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వం గెలుస్తుంది పేద ప్రజలకు అండగా నిలుస్తుంది

**ప్రొద్దుటూరు, మార్చి 12, (శ్రీచక్ర) :**

వైసీపీ ప్రభుత్వం గెలుస్తుందని, పేద ప్రజలకు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. ప్రొద్దుటూరు పట్టణంలో ఆయన నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో 25వ రోజు మంగళవారం 33వ వార్డులో ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి, తనయుడు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు వైసిపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి ఉందని పేద బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు అండగా నిలుస్తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి వార్డు ఇంఛార్జ్ అగ్గారపు శ్రీనివాసులు, వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గడపలో జగనన్న సంక్షేమ పథకాలు అందడంతో ప్రజలు సంతోషంతో వున్నారన్నారు. మరొకమారు తనకు ఎమ్మెల్యేగా, ఎంపీగా అవినాష్ రెడ్డిని, సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అవకాశం కల్పించాలని, మంచి చేసి ఉంటేనే ఆదరించాలని వార్డు లోని ప్రతి ఇంటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. 33వ వార్డులో 25 కోట్ల సంక్షేమం, 50 లక్షల అభివృద్ధి జరిగిందని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సోమవారం మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి వ్యాఖ్యలపై మాట్లాడుతూ వరదరాజులరెడ్డికి ఎవరినీ విమర్శించే నైతికత లేదన్నారు. ఆయన చెప్పిన వారిలో ఎవరూ మున్సిపాలిటీ నుండి జీతం తీసుకుంటూ తన కోసం పనిచేయలేదని, ఆయన చెప్పిన వారిలో కొంతమంది పేర్లు కూడా తనకు తెలియవన్నారు. తన పై ఆబండాలు వేసే ఆయన గతంలో తన కోసం పనిచేసే వారికి ఎస్. కె. ఎస్. సి కళాశాల నుండి జీతాలు ఇప్పించిన విషయం గుర్తించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, ఆప్కాబ్ ఛైర్మన్ మల్లెల ఝాన్సీ, ఎంపిపి శేఖర్ యాదవ్, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, జేసిఎస్ కన్వీనర్ కల్లూరు నాగేంద్ర రెడ్డి, వైసీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద, నాటక కళా పరిషత్ డైరెక్టర్ బండారు సూర్యనారాయణ, వైసీపీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో కురుస్తున్న సంక్షేమ జల్లుకు పునాదిపడ్డ రోజు మార్చి 12






- రాష్ట్ర చరిత్ర గతిని మార్చి ప్రజా పాలనకు శ్రీకారం చుట్టిన రోజు మార్చి 12
- నేను విన్నాను నేను ఉన్నాను అని నిరూపించిన జగన్మోహన్ రెడ్డి
- కల్లూరి రామిరెడ్డి, యాదాల వెంకట సాయి కిరణ్, షేక్ చాంద్ బాషా, పువ్వాడి రాంబాబు

**పామూరు, మార్చి 12 (శ్రీచక్ర) :**

చంద్రబాబు పాలనలో రాష్ట్రం లో కరువు కాటకాలు, అవినీతి, అక్రమాలు పేట్రేగిపోతున్న తరుణంలో మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమారుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో తిరిగి రామరాజ్యం తేవాలని, తన తండ్రి పరిపాలనను రాష్ట్ర ప్రజలకు చూపించాలని, దేశాన్ని శాసిస్తున్న సోనియా గాంధీని ఎదిరించి 2011 మార్చి 12న ఇడుపులపాయలో వైయస్సార్ ఘాట్ సాక్షిగా (యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ) వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని జగన్మోహన్ రెడ్డి ప్రారంభించడం జరిగింది అని వైసీపీ సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, పట్టణ ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్ , కనిగిరి ఏఎంసి వైస్ చైర్మన్ షేక్ చాంద్ బాషా బుజ్జి భాయ్ , మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు లు అన్నారు.నాటి నుంచి పేద ప్రజల పక్షాన పోరాటం చేస్తూ ఎన్నో ఉద్యమాలు నడిపి, 341 రోజులు సుమారు 3648 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించి ప్రతి గడపను పలకరించి ప్రత్యక్షంగా ప్రజల సాధక బాధలను విని నేను విన్నాను నేను ఉన్నాను అని రాష్ట్ర ప్రజలకు అభయమిచ్చి ఒంటరి పోరాటం చేసి 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో ఒక సునామీని సృష్టించి 151 స్థానాల్లో గెలుపొందడం జరిగిందని వారన్నారు. నాటి నుంచి రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తూ, ఎన్నో సంక్షేమ పథకాలను ప్రత్యక్షంగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో జమ చేస్తూ, ప్రజలకు పాలన సౌలభ్యం కలిగించేందుకు సచివాలయ వ్యవస్థను తీసుకురావడం చరిత్రలో మర్చిపోలేమని వారన్నారు. మేనిఫెస్టోలో 99 శాతం పూర్తి చేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో వై నాట్ 175 సాధించే దిశగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందుకు సాగుతున్నారని రాష్ట్ర ప్రజలు ఆయనకు మరొకసారి అండగా నిలవాలని వారు సూచించారు. గడచిన ఐదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే అది ఒక జగన్మోహన్ రెడ్డికే సాధ్యమని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైభవ రవి, యాట రాఘవేంద్ర, వైసిపి యువ నాయకులు షేక్ గయాజ్, స్వయంకృషి నాయబ్ రసూల్, చల్లా సుబ్బారావు, షేక్ హాజీ మలన్ గట్ల విజయభాస్కర్ రెడ్డి, పాలేటి ప్రేమ్ కుమార్, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**చీరాల, మార్చి 12 (శ్రీచక్ర) :**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం 13 వసంతాలు పూర్తిచేసుకుని 14వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా చీరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు ఆదేశాల మేరకు చీరాల గడియార స్తంభం సెంటర్ వద్ద దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో పేదలకు మరియు గర్భిణీ స్త్రీలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ జంజనం శ్రీనివాసరావు మాట్లాడుతూ... 2011 మార్చి12 న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అవిర్భవించారు. 13 వసంతాలు పూర్తిచేసుకుని 14వ వసంతంలోకి అడుగుపెట్టిందన్నారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల పేదరికంని గుర్తించినటువంటి వ్యక్తి ఎవరైనా రాష్ట్రంలో ఉన్నారంటే అది మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు.జగన్మోహన్ రెడ్డి ఈ 58 నెలలు ప్రజలకు అందుబాటులో ఉంటూ నవరత్నాలను ప్రవేశపెట్టారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేశారన్నారు. సచివాలయాలు,వాలంటరీ వ్యవస్థ ద్వారా భారత దేశంలోనే మంచి గుర్తింపు వచ్చిందన్నారు. వాలంటీర్ల ద్వారా ప్రజలకు ఇంటి వద్దకే పథకాలు అందించడం జరిగిందన్నారు.చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఈ నాలుగు సంవత్సరాలు అర్హులైన ప్రతి పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని అన్నారు.చీరాల నియోజకవర్గంలో ప్రశాంతతను నెలకొల్పి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజాస్వామ్య పద్ధతిగా పరిపాలన చేశారన్నారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బలరామకృష్ణమూర్తి తనయుడు కరణం వెంకటేష్ బాబును చీరాల శాసనసభ్యునిగా నిలబెట్టబోతున్నారన్నారు. సుస్థిరమైన పరిపాలనకు అవకాశం కల్పించాలని మరల మన జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బొనిగల జై సన్ బాబు, పార్టీ అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు,ఆర్ బి కే చైర్మన్ పల్ల పోలు శ్రీనివాసరావు,రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లి వైష్ణవి,శిఖా సురేష్,చీమకుర్తి బాలకృష్ణ,అందే కృష్ణ,ఆవుల అశోక్,చిలుకోటి శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్లు,వార్డ్ ఇన్చార్జిలు,జేసీఎస్ ఇన్చార్జిలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం ఇస్తే గెలిచి గిఫ్ట్ ఇస్తా: అవ్వారు ముసలయ్య



**చీరాల, మార్చి 12 (శ్రీచక్ర) :**

వైసీపీ నియోజకవర్గ అభ్యర్థిగా అవకాశం ఇస్తే చీరాలలో గెలిచి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి గిఫ్ట్ గా ఇస్తానని బీసీ కమిషన్ సభ్యులు వైసీపీ మేనిఫెస్టో కమిటీ సభ్యులు అవ్వారు ముసలయ్య అన్నారు. మంగళవారం తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చీరాల మున్సిపల్ కౌన్సిలర్ గా నాలుగు దఫాలు గెలిచినట్లు చెప్పారు. ఉద్దండులైన రాజకీయ నాయకుల సహకారంతో ఈ స్థాయికి ఎదిగానని అన్నారు.1994లో బీఎస్పీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్నట్లు తెలిపారు.అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరి ఎన్నో పదవులు అధిరోహించారని అన్నారు.డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సూచనతో కొణిజేటి రోశయ్య గెలుపుకు కృషి చేశానని తెలిపారు.అనంతరం రాజశేఖర్ రెడ్డి మరణానంతరం ఆయన కుమారుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్థాపించిన వైసీపీలో చేరానని తెలిపారు.చీరాల నియోజకవర్గంలో ప్రగడ కోటయ్య సజ్జా చంద్రమౌళి అనంతరం చేనేతలు శాసనసభ్యులుగా గెలిచిన దాఖలాలు లేవన్నారు.ఆ వర్గానికి టిక్కెట్లు కూడా కేటాయించలేదని తెలిపారు. చీరాలలో 1,97,000 మంది ఓటర్లు ఉండగా వారిలో 69% మా చేనేతలే ఉన్నారని తెలిపారు.ఈసారైన చేనేతలకు ఐదు సీట్లు కేటాయించాలని అన్నారు.ఈనెల రెండో తేదీన కొంతమంది నాయకులతో కలిసి రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో చీరాల టిక్కెట్ ను బీసీలకు కేటాయించాలని విన్నవించామని అన్నారు.ఒకవేళ బీసీలకు కేటాయిస్తే తమ పార్టీ నుండి తాను టికెట్ ఆశిస్తున్నానని తెలిపారు.నాకు అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలు ఉన్నాయన్నారు.పోయిన ఎన్నికల్లో దర్శి నియోజకవర్గం పరిశీలకునిగా తనను జగన్మోహన్ రెడ్డి పంపిస్తే అక్కడ అభ్యర్థి అయిన మద్దిశెట్టి వేణుగోపాల్ కె నలభై వేల ఓట్ల మెజారిటీ వచ్చేలా కృషి చేశానని తెలిపారు. అదేవిధంగా చీరాలలో రోశయ్యకు మద్దతుగా నిలిచి ఆయనను అత్యధిక మెజారిటీతో గెలిపించానని చెప్పారు. మూడుసార్లు తనకు టిక్కెట్ ఇవ్వలేదని ఈసారైనా తనకు టిక్కెట్ ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇస్తే ఘన విజయం సాధించి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి బహుమతిగా ఇస్తానని తెలిపారు.

## సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపిన నూర్ భాషా దూదేకుల సంఘం నాయకులు


**ప్రొద్దుటూరు, మార్చి 12 (శ్రీచక్ర) :**



నూర్ బాషా (దూదేకుల)ను కులం పేరుతో దూషిస్తే శిక్ష తప్పదని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేస్తూ జీవోను విడుదల చేసిన సందర్భంగా ప్రొద్దుటూరు నూర్ భాషా దూదేకుల సంఘం నాయకులు నాగూర్, పగిడాల దస్తగిరి, కోటవీధి రమేష్ లు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం వారు పత్రిక ప్రకటన విడుదల చేస్తూ దూదేకులను అసభ్య పదజాలంతో విమర్శలు చేస్తే ఐపీసీ సెక్షన్ 1860 ప్రకారం చర్యలు తీసుకుంటామని ఉత్తర్వులు జారీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం దూదేకుల కులస్తుల గౌరవాన్ని పెంచిందని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ముస్లిం దూదేకుల పొలిటికల్ జాయింట్ యాక్షన్ కమిటీ విజ్ఞప్తి మేరకు రజకుల కమ్యూనిటీ మాదిరిగానే దూదేకులకు కూడా చట్టాన్ని వర్తింపజేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఈ మేరకు అన్ని శాఖల అధిపతులకు, జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చినట్లు ఏపీ బీసీ సంక్షేమశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. అనంతరాము ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు తెలిపారు. తమ విజ్ఞాపనను పరిగణనలోకి తీసుకుని పెద్ద మనసుతో ఉత్తర్వులు ఇచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికి రుణపడి ఉంటామని తెలిపారు. రెండు దశాబ్దాలుగా ఈ విషయమై రాష్ట్ర నూర్ భాషా దూదేకుల సంఘం అనేక పోరాటాలు చేసిందన్నారు . తమ ఆవేదనను సీఎం వైఎస్ జగన్ అర్థం చేసుకున్నారని పేర్కొన్నారు. ఇకపై సినిమాల్లోను, సమాజం లోను దూదేకులను తిడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. అలాగే ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాచమల్ల శివప్రసాద్ రెడ్డి నూర్ భాషా దూదేకుల సంఘ అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. దూదేకుల కులస్తులను అన్ని రకాలుగా ఎమ్మెల్యే రాచమల్లు ఆదుకుంటున్నారని పేర్కొన్నారు.

## వైయస్సార్ స్వర్ణ యుగాన్ని మరలా తెచ్చిన జగన్మోహన్ రెడ్డి

- సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం దూసుకుపోతుంది : గంటా రమణయ్య



**పామూరు, మార్చి 12 (శ్రీచక్ర) :**

అవినీతి అక్రమాల చంద్రబాబు పరిపాలనకు చరమగీతం పాడి 2011 మార్చి 12వ తేదీన యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీని స్థాపించి రాష్ట్రంలో ఒంటరి పోరాటం చేసి, రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేసి 2019లో 151 యొక్క స్థానాలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రజలకు వైయస్ రాజశేఖర్ రెడ్డి అందించిన స్వర్ణ యుగాన్ని తన పాలనలో మరొకసారి అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభినందనీయుడని వైసీపీ నాయకులు, ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి గంటా రమణయ్య తెలిపారు. స్థానిక గంటా క్యాంపు కార్యాలయం నందు ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబం, నవరత్నాల పథకాలతో, ఇతర సంక్షేమ పథకాలతో లబ్ది పొందారని ఆయన అన్నారు. రానున్న ఎన్నికల్లో మరొకసారి జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా, దద్దాల నారాయణ యాదవ్ ను ఎమ్మెల్యేగా గెలుపొందడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన సూచించారు.

## పదవ తరగతి పరీక్షల 11 సెంటర్లను పరిశీలించిన ఎంఈఓ



**చీరాల, మార్చి 12 (శ్రీచక్ర) :**

ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షల నిమిత్తం మంగళవారం చీరాల టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో పదవ తరగతి ఫస్ట్ సెట్ ను డిపాజిట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎంఈఓ సుబ్రహ్మణ్యేశ్వర్ మాట్లాడుతూ... ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షలు నిమిత్తం మార్చి 18 నుంచి ప్రారంభం కాబోతున్న పరీక్షలకు సంబంధించి చీరాల మండలంలో మొత్తం 11 సెంటర్లను నియమించడం జరిగిందన్నారు. వాటిలో 2068 మంది విద్యార్థులు ఎస్ ఎస్ సి పబ్లిక్ ఎగ్జామ్స్ కు హాజరవుతున్నారని అన్నారు. వీటికి సంబంధించిన ప్రతి సెంటర్ ని పరిశీలించడం జరిగింది అన్నారు.ప్రతి సెంటర్లోనూ ప్రాథమిక అవసరాలైనటువంటి రైటింగ్ బల్లలు,డ్రింకింగ్ వాటర్, టాయిలెట్స్ వసతులను అన్నింటిని పరిశీలించి చర్యలు తీసుకొని సమకూర్చడం జరిగిందన్నారు.11 సెంటర్లకు సంబంధించి సుమారుగా 128 మంది ఎస్ జి టి ఉపాధ్యాయులను పీఈటీలను ఇన్విజిలేటర్లుగా డివో నియమించడం జరిగిందన్నారు. 18 నుంచి జరగాల్సిన పరీక్షలకు చీరాల మండలం నుంచి డి వో లు చీఫ్ సూపర్డెంట్లు అందరూ అందుబాటులో ఉన్నారన్నారు. పరీక్షలకు సంబంధించిన విద్యార్థులందరూ తగిన జాగ్రత్తలు తోటి పరీక్షలకు హాజరై చక్కగా ఈ సదుపాయాలను ఉపయోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో 11 సెంటర్ల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## బింగినిపల్లి గ్రామంలో పల్లె పల్లెకు సురేష్ కార్యక్రమం



**కొండేపి, మార్చి12(శ్రీచక్ర) :**

సింగరాయకొండ మండలం బింగినిపల్లి గ్రామంలో పల్లె పల్లెకు సురేష్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులుకొండపి నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంఛార్జ ఆదిములపు సురేష్ సింగరాయకొండ మండల వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఇప్పటివరకు ఏ గ్రామంలో లేని విధంగా తన స్వంత గ్రామంలో మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్ నీ రవిరెడ్డి భారీ స్థాయిలో ఘనస్వాగతం పలకడం జరిగింది. స్థానికంగా ఉన్నటువంటి ఆంజనేయస్వామి ఆలయం వద్ద పూజలు నిర్వహించి, అనంతరం స్థానికంగా నిర్మించిన సిమెంట్ రోడ్డున మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్ ప్రారంభించడం జరిగింది. అనంతరం అక్కడ నుంచి సామంతుల రవిరెడ్డి ఆధ్వర్యంలో కనీవినీ ఎరుగని రీతిలో మంత్రివర్యులు ఆదిమూలపు సురేష్ ని ప్రచారరథం పై భారీ స్థాయిలో ఏర్పటు చేసిన ర్యాలీ తో బింగినిపల్లి పంచాయితీ పరిధిలోని పెద్దనబోయిన పాలెం వద్దకు తోడ్కొని తీసుకొని వెళ్లడం జరిగింది.

# జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి- జడ్జి కె. భరత్ చంద్ర

**కనిగిరి, మార్చి12(శ్రీచక్ర) :**

ఈ నెల 16 న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కనిగిరి కోర్టు ఆవరణలో కనిగిరి కోర్టు పరిధిలో ఉన్న పోలీస్ సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ సమావేశంలో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జూనియర్ సివిల్ జడ్జి కె. భరత్ చంద్ర మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గమని అన్నారు. కక్షిదారులు రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోనేటట్లు చూడాలని పోలీస్ వారిని ఆదేశించారు. ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు న్యాయశాఖ కృషి చేస్తున్నదని, ఇందులో భాగంగానే లోక్ అదాలత్ లను నిర్వహించి కేసులను పరిష్కరిస్తున్నదని తెలిపారు. వాది, ప్రతివాదులు కాలయాపన చేయకుండా రాజీ ద్వారా కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు. కోర్టు కేసుల పెండింగ్ సమస్యకు లోక్ అదాలత్ పరిష్కారమని అన్నారు. కోర్టుల్లో పెండింగులో వున్నకేసుల్లో ఎక్కువగా క్రిమినల్ కేసులేనని, వాటిలో రాజీ పడదగిన క్రిమినల్ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించకోవాలని అన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోని కేసులను పరిష్కరించుకోనే విధంగా పోలీస్ వారు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో కోర్టు పరిధిలోని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఏఐఓసి కేంద్రాలలో పోషణ పక్వాడా కార్యక్రమం ఏర్పాటు



**చేరాల, మార్చి 12 (శ్రీచక్ర) :**

వేటపాలెం ప్రాజెక్టు చీరాల మున్సిపాలిటీ పరిధిలో ఈ సెక్టార్ నందు భావనారుషిపేట శివాలయంలోని ఏఐఓసి కేంద్రాల్లో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేటపాలెం ప్రాజెక్టు ఏసీడీపీఓ ఎం సుచరిత మాట్లాడుతూ...ఏఐఓసి కేంద్రాలలో పోషణ పక్వాడ కార్యక్రమం మంగళవారం ఈసీసీఎఫ్ యాక్టివిటీస్ నిర్వహించడం జరిగింది అన్నారు. ఇందులో భాగంగా ఫ్రీ స్కూల్ యాక్టివేటర్ అయినా కార్నర్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బ్లాక్ కార్నర్,స్టోరీ కార్నర్,డ్రాయింగ్ కార్నర్,రైటింగ్ కార్నర్, ప్లే కార్నర్,పజిల్స్ కార్నర్ ఇలా ఫ్రీ స్కూల్ పిల్లల చేత చేయించి పిల్లలు యొక్క తల్లిదండ్రులు ముందు ప్రదర్శించడం జరిగిందన్నారు. దీనివలన పిల్లల యొక్క శారీరక, మానసిక, భాషాభవ్య సాంఘిక భావనతో మరియు సృజనాత్మక అభివృద్ధిలన్నింటిని అంచనా వేయడమే కాకుండా వారి యొక్క నైపుణ్యాత ప్రదర్శనలకు తల్లిదండ్రులకు వివరించడం ద్వారా అంగన్వాడి కేంద్రంలో ప్రీస్కూల్ కార్యక్రమం వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ డి కవిత,ఈసిసిఈ ప్రదం నుండి సిహెచ్ సుప్రజ,కార్యకర్తలు ఎండి నిలోఫర్,వి ప్రియాంక ఆయాలు మరియు ప్రీస్కూల్ తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ గారు సైకిల్ బయట ఉండాలని మాట్లాడారు ఫ్యాన్ లోపల ఉండాలని మాట్లాడారు నీ ఫ్యాను రిపేరింగ్ వస్తే జిలేబి వేస్తావా

**ఎర్రగొండపాలెం, మార్చి 12 (శ్రీచక్ర) :**

జగన్మోహన్ రెడ్డి పదే పదే సైకిల్ బయట ఉండాలి అని మాట్లాడుతున్నారు నీ ఫ్యాన్ రిపేరింగ్ వస్తే ఫ్యాను పాత ఇనుముకి పనికిరాదు అదే సైకిలు రిపేరింగ్ చేసుకుని పిల్లలు నేర్చుకుంటారు కానీ జిలేబి కి కూడా పనికిరాదు జగన్మోహన్ రెడ్డి కానీ మీరు మాట్లాడటం సందర్భంగా కాదు జగన్మోహన్ రెడ్డి బిజెపి ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు తిమోతి మిమ్మల్ని ఒక క్వశ్చన్ అడుగుతున్నాను మీరు గాని నీ ఫ్యామిలీలో గాని సైకిల్ తొక్కకుండా మీరు ఏమన్నా ఉన్నారా సైకిల్ తొక్కిన తర్వాతనే మీరు బైక్ నేర్చుకున్నారు ప్రతి ఒక్కరు ఇప్పుడు పుట్టిన పిల్లలు గానీ మూడు సంవత్సరాల పిల్లలు నుంచి సైకిల్ కావాలని అడుగుతున్నారు అందరు ఆ సైకిల్ నేర్చుకున్న తర్వాతనే బైకు నేర్చుకున్నారు రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు గాని సైకిల్ తొక్కకుండా బైక్ నేర్చుకున్నారా చెప్పండి జగన్మోహన్ రెడ్డి జగన్ మీరు సైకిల్ తొక్క లేద మీ లైఫ్ లో నీ ఫ్యామిలీలో గానీ సైకిలు అంటుకోలేదా సైకిల్ తొక్కకుండా మీరు బైకు నేర్చుకున్నారా కారు డ్రైవ్ చేస్తున్నారా పదేపదే సైకిల్ బయట ఉండాలా ఇంట్లో ఫ్యాన్ ఉండాలని మీరు మాట్లాడుతునారు రామారావు ఉన్న కాడ నుంచి తెలుగుదేశం పార్టీ పుట్టింది కానీ మీరు సైకిల్ బయట ఉండాలని మాట్లాడుతున్నారు జగన్ గ నేను అడుగుతున్న మిమ్మల్ని పదేపదే అడుగుతున్న నీవు సైకిల్ నేర్చుకోకుండా బైక్ నేర్చుకున్నావా నువ్వు బైకు అందరికీ నేర్పించావా కారు డ్రైవింగ్ నేర్పించవ జగన్మోహన్ రెడ్డి నేను అడిగే దానికి మీరు సమాధానం చెపాలి సైకిల్ బయట ఉండటం అని మాట్లాడటం నీకు కరెక్ట్ కాదు జగన్ అది నీకు కరెక్ట్ కాదు జగన్మోహన్ రెడ్డి సైకిలు ఇప్పుడు పుట్టిన పిల్లలు గానీ పదేపదే సైకిల్ కావాలి అని అడుగుతున్నారు కానీ ఫ్యాన్ గురించి అడగటం లేదు కదా పుట్టిన పిల్లలు సైకిల్ సైకిల్ కావాలని అడుగుతున్నారు మనం సైకిల్ తొక్కిన తర్వాతనే కదా బైక్ నేర్చుకున్నది జగన్మోహన్ రెడ్డి సైకిల్ లేకుండా మీరు బైకు నేర్చుకున్నారా డ్రైవింగ్ చేసింది నువ్వు పదేపదే ఎత్తి పోతలు మాటలు మాట్లాడితే మేము ఊరుకోము జగన్ మోహన్ రెడ్డి మీరు ఇప్పుడు పుట్టిన పిల్లలని అడుగు ఫ్యాను కావాలని అడుగుతారా సైకిల్ కావాలని అడుగుతారా ఒక్కసారి ఆలోచన చేసుకొని మాట్లాడండి జగన్ తెలుగుదేశం పార్టీ ముందు పుట్టిందా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముందు పెట్టావా సైకిల్ గురించి మాట్లాడితే మేము ఊరుకోము సైకిల్ బయట ఉండాలని మాట్లాడుతున్నావు కానీ ఇప్పుడు మూడు సంవత్సరాల పిల్లల నుండి లేస్తే సైకిల్ కావాలనుకుంటున్నారు ఫ్యాన్ అడగటం లేదు జగన్ త్రిపురాంతకం బిజెపి ఎస్సీ మోర్చామండల అధ్యక్షుడు తిమోతి మాట్లాడుతున్నారు.



## ఎన్నికల నేపధ్యంలో పోలీస్ కవాత్

### గ్రామీణ సిఐ సత్యనారాయణ



**చీరాల, మార్చి 12 (శ్రీచక్ర) :**

త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని చీరాల గ్రామీణ సిఐ సత్యనారాయణ తెలిపారు. మంగళవారం ఈపురుపాలెం పరిధిలోని ఈపురుపాలెం స్ట్రెయిట్ కట్ దగ్గర్నుంచి బాపట్ల పారా మిలటరీ సిబ్బందితో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ...సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకోని సమశ్యాత్మక గ్రామాలలో ముందుగా పోలీస్ కవాత్తు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలని ఎటువంటి సంఘటనలు తలెత్తిన మేమున్నాం అంటూ భరోసా ఇస్తున్నామన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మరియు డిఎస్పీ ప్రసాద్ ఆదేశాలు మేరకు సమస్యాత్మకమైన గ్రామాలలో ముందస్తు పోలీస్ కవాత్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలోఈపురుపాలెం ఎస్ఐ పి శివకుమార్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలి

**పెద్దకడబూరు మార్చి 12 (శ్రీచక్ర) :**

పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని, తద్వారా రోగాలు దరికి రావని ఐసీడీఎస్ సీడీపీఓ నాగమణి స్పష్టం చేశారు. మంగళవారం పెద్దకడబూరు మండలంలోని హనుమాపురం గ్రామంలో సూపర్ వైజర్ వీరగోవిందమ్మ ఆధ్వర్యంలో అంగన్ వాడీ కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవంలో భాగంగా గర్భిణీలు, బాలింతలకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా పౌష్టికాహార పద్దతులను వివరించారు. తప్పనిసరిగా పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని, తద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సిబ్బంది అయ్యన్న, అంగన్వాడీ కార్యకర్తలు ఈరమ్మ, మహదేవి , గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.



# స్కందపురి కోటలో కోటపాటి జనార్దన్

**పామూరు, మార్చి12(శ్రీచక్ర) :**

కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పామూరు మండలం బొట్ల గూడూరుకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త కోటపాటి జనార్దన్ రావు పేరు దాదాపు ఖరారు అయినట్లు తెలుస్తోంది. వివాదరహితుడిగా అందరికీ సుపరిచితుడు ఐన కోటపాటి జనార్ధన్ ను వివిధ రాజకీయ కోణాల్లో ఎంపిక చేసినట్లు విశ్వసనీయ సమాచారం అందుతుంది.



# శ్రీమద్రామాయణం మానవీయ విలువలకు దర్పణం





- **తితిదే డాక్టర్ మల్లు వేంకటరెడ్డి**

**పెద్దకడబూరు, మార్చి 12 (శ్రీచక్ర) :**

శ్రీమద్రామాయణం మానవీయ విలువలకు ప్రతీకగా నిలుస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. మంగళవారం తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెద్దకడబూరు మండలం హెచ్ మురవణి గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం నందు ప్రారంభమైన ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించిన సందర్భంగా వారు ప్రారంభోపన్యాసం చేశారు. ప్రతిరోజు స్థానిక భజన మండలిచే భజనలు, బ్రహ్మాచారి జయదేవానంద స్వామిచే మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ధార్మిక ప్రవచనాలు, శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భజన మండలి అధ్యక్షులు నంబి నరసింహమూర్తి, యు. గోవిందు, వి. శ్రీశైలాచారి, యం. ఈరన్న, కె. కృష్ణ, భూమిక, హనుమంతు, వీరేశ్, జె. భూషన్, బి.గోవిందు,మల్లేశ్, చాకల కృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ విష్ణు ఇంజినీరింగ్ కాలేజీ ఫర్ విమెన్‌లో నిర్వహించిన "టెక్నోవా 2కే24" - జాతీయ స్థాయి మహిళా సాంకేతిక సదస్సు

**భీమవరం, మార్చి 12 (శ్రీచక్ర) :**

శ్రీ విష్ణు ఇంజినీరింగ్ కాలేజీ ఫర్ విమెన్ ఆధ్వర్యంలో "టెక్నోవా 2%ఖ%24" అనే పేరుతో జాతీయ స్థాయి మహిళా సాంకేతిక సదస్సును ఈనెల 11 మరియు 12 తేదీలలో విష్ణు క్యాంపస్ నందు నిర్వహించినట్లు సదస్సు కన్వీనర్ డాక్టర్ ఎ. శ్రీకృష్ణ మంగళవారం తెలియజేశారు. ఈ సదస్సులో 46 ఇంజిజీరింగ్ కళాశాలలకు చెందిన సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగిందని, ఈ సదస్సులో భాగంగా హ్యాకతాన్, మేకతాన్, ప్రాజెక్ట్ ప్రదర్శనలు, కోడింగ్ కాంటెస్ట్ పోటీలు, క్విజ్ ప్రోగ్రామ్స్, బిజినెస్ ఈవెంట్స్, టెక్నీకల్ ట్రజర్ హంట్, జియో వాల్ కాంపిటీషన్, యంగ్ మేనేజర్, త్రీడి మోడలింగ్, సర్క్యూట్ క్రాఫ్ట్ ఈవెంట్, స్పాట్ ఈవెంట్స్, లాంటి వివిధ పోటీలను నిర్వహించడం జరిగిందని కన్వీనర్ పేర్కొన్నారు. కార్యక్రమాలు విచ్చేసిన మైక్రోసాఫ్ట్ బెంగుళూరు శాఖలో డిజైనర్ గా పనిచేస్తున్నటువంటి పవన్ కుసుమా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు తమ స్వంత ఆలోచనలతో ఉన్నత జీవితానికి నిచ్చెనలు వేయాలని అన్నారు. దేశంలోని కార్పొరేట్ రంగం ఉద్యోగస్తుల నుండి ఎటువంటి నైపుణ్యాలను ఆశిస్తుందో ఆ విధంగా నైపుణ్యాలను, ఆలోచనాతీరుని, మరియు వ్యక్తిత్వాన్ని రూపొందించుకోవాలని చెప్పారు. జీవితంలోని వివిధ సందర్భాల్లో ఏ విధంగా ఆలోచించాలి, ఎలా నిర్ణయాత్మకంగా ఉండాలో కూడా నేర్చుకోవాలని, అందుకోసం ఇటువంటి సాంకేతిక సదస్సులు విద్యార్థులకు చాలా దోహదపడతాయనిపేర్కొన్నారు. రెండో రోజు విష్ణు క్యాంపస్ లోని బి. సీతా ఇండోర్ ఆడిటోరియం లో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను ఉద్దేశించి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శ్రీనివాస రాజు మాట్లాడుతూ నేడు కార్పొరేట్ రంగంలో మహిళలు వివిధ రంగాల్లో రాణిస్తున్నారని, కాబట్టి మహిళా ఇంజినీర్లు, మహిళా మేనేజర్ల ఆవశ్యకత చాలా ఉందని అన్నారు. కావున అందివస్తున్న అవకాశాలను సద్వినియోగ పరచుకోవడం కోసం విద్యార్థులు నిరంతరం సాంకేతిక రంగంలోని నూతన విధానాలు, ప్రాజెక్ట్ రూపకల్పన రీతులు, మరియు నూతన మెళుకువలను అలవర్చుకోవాలని, తద్వారా తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిద్దిద్దుకోవడానికి అవకాశాలు మెండుగా ఉంటాయని చెప్పారు. ఇటువంటి సాంకేతిక సదస్సుల వల్ల వివిధ కళాశాలాలకు చెందిన విద్యార్థుల మధ్య జ్ఞాన మార్పిడికి అవకాశాలు ఏర్పడతాయని, ఆలోచనలో విశాల భావాలు చోటుచేసుకుంటాయని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్స్ ను అందజేయడం జరిగింది. వాటికీ అదనంగా సుమారు ఒక లక్షా పదివేల రూపాయల నగదు ప్రోత్సాహక బహుమతులను కూడా విజేతలకు అందజేయడం జరిగింది. ఇందులో భాగంగా కళాశాల యందు పది సంవత్సరాల అంతర్గత ఉద్యోగ అనుభవ కాలాన్ని పూర్తిచేసుకున్న 14 మంది అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బందిని కళాశాల యాజమాన్యం తరఫున సత్కరించి, బహుమతులను అందజేయడం జరిగింది. అంతేకాకుండా కళాశాల విద్యార్థులు మరియు సిబ్బంది కొరకు నిర్వహించే సాంవత్సరిక ఆటల పోటీలు "స్పోర్టీ ఫై" విజేతలకు కూడా ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగాధిపతులు, డీన్స్, అధ్యాపకులు, కళాశాల మరియు వివిధ ఇతర ఇంజినీరింగ్ కళాశాలల నుండి ఈ సదస్సుకు విచ్చేసిన విద్యార్థులు పాల్గొన్నారు.








# రహదారులను తీర ప్రాంత ప్రజలకు అంకితం

- పేరుపాలెం బీచ్ రాష్ట్రంలో రెండో స్థానం పొందింది
- చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు



**భీమవరం/నరసాపురం, మార్చి 12 (శ్రీచక్ర) :**

తీరప్రాంత గ్రామాల్లో కోట్లాది రూపాయలతో నిర్మించిన, రహదారులను ఈ ప్రాంత ప్రజలకు అంకితం చేస్తున్నానని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. మంగళవారం మండలంలోని పాతపాడు, పేరుపాలెం,కెపిపాలెం గ్రామాల్లో పలు రహదారుల అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు, ప్రారంబోత్సవాలు నిర్వహించారు. పాతపాడు గ్రామంలో రూ :27.6 లక్షలతో చేపట్టిన మంచినీటి సరఫరా పనులకు, పేరుపాలెంలో రూ.28,కోట్లుతో నిర్మిస్తున్న ముత్యాలపల్లి-మోళ్ళపర్రు సీసీ రోడుకు, 'పేరుపాలెం బీచ్ లో రూ.4.80లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ప్రారంభోత్సవం, అదే గ్రామంలో మెట్రేవు నుండి మోళ్ళపర్రు వరుకు రూ :8,కోట్లతో నిర్మించే సీసీ రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. కెపిపాలెం సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన ఫిష్ ఆంధ్రా దుకాణాన్ని ఆయన ప్రారంబించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ . కెపిపాలెం, పేరుపాలెం బీచ్లను అనుసందానం చేస్తూ రహదారులు నిర్మాణం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. 2020లో బీచ్ ఫెస్టివల్ నిర్వహించి కెపిపాలెం. పేరుపాలెం బీచ్లకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేరున నామకరణం చేసిన ఘనతకూడా తమకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో గ్రేడ్ వన్ బీచ్ గా వైజాగ్ లోని బీమిలీ బీచ్ ప్రసిద్ధి చెందితే గ్రేడ్ టూగా పేరుపాలెం బీచ్ పేరు దక్కించుకుందన్నారు. దీంతో బీచ్ మరింత బివృద్ధికి సులభం అవుతుందన్నారు. మోళ్ళపర్రు నుండి కెపిపాలెం బీచ్లకు డబుల్ రోడ్డులు నిర్మాణం చేపట్టగా ఇప్పటికే ఒక లైన్ రహదారి పూర్తి అయ్యిందన్నారు. మరో లైన్ రహదారి నిర్మాణ దశలో ఉందన్నారు. ముత్యాలపల్లి నుండి మోళ్ళపర్రు వరకూ రహదారి పనులు 30 శాతం పూర్తి అయ్యాయని మిగిలిన పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. ముందుగా పేరుపాలెం నార్త్ గ్రామానికి చేరుకున్న ఆయన వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహనికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అదే గ్రామంలోరూ :15, లక్షలు పంచాయతీ నిధులతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్సు ఆయన ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్లు తిరుమాని విజయలక్ష్మి, పేరుపాలెం వెంకన్న, కడలి సోంబాబు, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, ఎంపీటీసీ డివివి సత్యనారాయణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్రి ఏసుబాబు, అందే భుజంగరావు, కవురు సాయి, ఓసూరి విజ్జిబాబు, పోతుల రమేష్, కొల్లాబత్తుల రవి కుమార్, ఉంగరాల పాణి, కందులపాటి రాజేశ్వరరావు, మెండి వెంకట రత్నం. రేవు రాంబాబు, తన్నీడి గిరి, పత్తి రాంబాబు, మోటుపల్లి రామభాస్కరరావు. సరిపల్లి సుబ్బరాజు, కనుమూరి ఆంజనేయరాజు, అయితం చిన్ని, అల్లం చిన్నా, చినిమిల్లి చందు తదితరులు పాల్గొన్నారు.

# పెనుమంట్ర సమస్యత్మకమైన గ్రామాల్లో పోలీసు బలగాల కవాతు





**భీమవరం/పెనుమంట్ర, మార్చి 12 (శ్రీచక్ర) :**

పెనుమంట్ర మండలంలోని ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి తెలిపారు. మంగళవారం సాయంత్రం పెనుమంట్ర మండల ఎస్పైపర్రు మల్లిపూడి జుత్తిగ సమస్యాత్మక గ్రామాల్లో కేంద్ర పోలీస్ బలగాలు కవాతు నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకునిలా సానుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పెనుమంట్ర ఎస్ఐ పి రవీంద్రబాబు తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని సంకేతాలను ఇస్తూ పోలీసులు ర్యాలీ నిర్వహించే అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి ఏ ఎస్ఐ వెంకటేశ్వరరావు ఎన్నికల సెక్టార్ అధికారులు యశ్వంత్ బి ఎల్ వో లు మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# పిఠాపురంలో ఘనంగా పౌష్టికాహార పక్షోత్సవాలు




**పిఠాపురం, మార్చి 12 (శ్రీచక్ర) :**



కాకినాడ జిల్లా, పిఠాపురం మండలం, పిఠాపురం పట్టణం, స్థానిక కత్తుల గూడెం అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవాలు మంగళవారం సూపర్వైజర్ మణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పౌష్టికాహారం గురించి ప్ల కార్డులు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో పోషక లోపంపై అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో పి.నాగజ్యోతి,పి.రత్నకుమారి,ఇ.ప్రజావాణి, ఎం.స్వర్ణలత, ఎ .కనక లక్ష్మి,ఎ.ఎన్. యం. లలిత కుమారి, ఆశ వర్కర్ పద్మావతి,ఆయాలు, గర్భిణీలు,బాలింతలు, పాల్గొన్నారు.

# పంటల గిట్టుబాటు ధరకు చట్టం చేయడానికి పదేళ్ల కాలం సరిపోలేదా



**వీరవాసరం, మార్చి 12 (శ్రీచక్ర) :**

దేశంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కోసం చట్టం చేస్తామని వాగ్దానం చేసిన బిజెపి ప్రభుత్వానికి పదేళ్ల కాలం సరిపోలేదా అంటూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జుత్తిగ నరసింహ మూర్తి ప్రశ్నించారు. ఈనెల 14న ఢిల్లీలో జరుగుతున్న రైతాంగ పోరాటాన్ని జయప్రదం చేయాలంటూ చేపట్టిన ప్రచార యాత్ర వీరవాసరం చేరుకున్న సందర్భంలో ఆయన ప్రసంగించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాని కంటే భిన్నమైన పాలనను అందిస్తామని ధరలు తగ్గిస్తామని ఉద్యోగాలు కల్పిస్తామని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు వాగ్దానం చేసి పదేళ్ల అయిందని ఈ పదేళ్ల కాలంలో చేసిన వాగ్దానాలను పక్కనపెట్టి కార్పొరేట్ సేవలో మునిగి తేలుతుందని అన్నారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడం తప్ప ప్రజలకు ఏ ఒక్క మంచి పని చేయలేదని అన్నారు. ఎన్నికల బాండ్లు పేరుతో లక్షల కోట్ల రూపాయలు పొందిన బిజెపి ఆ వివరాలను బయట పెట్టమంటే ముందుకు రాకపోవడం అవినీతిని తెలియజేస్తుందని అన్నారు. అవినీతి లేదన్నారు వారసత్వం లేదన్నారు రౌడీయిజం లేదన్నారు కానీ అన్నీ ఉన్నాయని రుజువు అవుతుందని అన్నారు. గత కాంగ్రెస్ పాలనలో లేని అనేక మోసపూరిత విధానాలు ఈ పదేళ్ల కాలంలో బిజెపి అనుసరించడమే కాదు రైతులు మీద కార్మికుల మీద ప్రజాతంత్ర వాదుల మీద ప్రశ్నించిన వారి మీద దాడులు కేసులు పెట్టడం స్పష్టంగా కనబడుతుంది అని అన్నారు. వికసిత భారత్ అంటూనే నశించిపోయే భారతదేశాన్ని చూపిస్తున్నారని అన్నారు. ఇంత జరుగుతున్నా రాష్ట్రంలో అధికార ప్రతిపక్ష పార్టీలు నరేంద్ర మోడీ చంక నెక్కుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జక్కం శెట్టి సత్యనారాయణ బి వాసుదేవరావు ఎం ఆంజనేయులు గొర్ల రామకృష్ణ ఎం వైకుంఠరావు ఇంజేటి శ్రీను శేషపు ఆశ్రయ బి వరలక్ష్మి నారాయణమూర్తి కొటికలపూడి శ్రీను బొబ్బనపల్లి సూర్యచంద్రరావు శ్యాము తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**భీమవరం/పెనుమంట్ర, మార్చి 12 (శ్రీచక్ర) :**



పెనుమంట్ర తహసీల్దార్ కార్యాలయం సమీపంలో మంగళవారం ఎదురు ఎదురుగా రెండు మోటార్ సైకిల్ లు వేగంగా ఢీ కొనడంతో మోటారు సైకిల్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో బ్రాహ్మణ చెరువు గ్రామానికి చెందిన కడలి గోవింద్ (33)కి తలకి తీవ్రంగా గాయం కాగా సుమారు 35 సంవత్సరాల వయసు కలిగిన గుర్తుతెలియని వ్యక్తికి తలకి తీవ్రమైన గాయమై అధిక రక్తస్రావంతో మన ఊపిరితో ఉండగా స్థానికులు పెనుమంట్ర 108 వాహనానికి అందించగా అందుకున్న ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్బాలకృష్ణ, పైలెట్ బ్రహ్మాజీ హుటాహూ టిన సంఘటన స్థలానికి చేరుకొని ప్రాథమిక వైద్యం చేసి మెరుగైన వైద్యం నిమిత్తం తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో కొనఊపిరితో ఉన్న గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు.

# నవరత్నాలతో పేదల కళ్ళల్లో ఆనందం

● దెందులూరు మండలం పార్టీ అధ్యక్షుడు కామరెడ్డి నాని



**దెందులూరు, మార్చి 12(శ్రీచక్ర) :**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలతో పేదల కళ్ళలో ఆనందం నిండుకుందని దెందులూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కామరెడ్డి నాని అన్నారు. నవరత్నాల పథకంలో భాగంగా మండలంలోని గాలాయగూడెం లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి వెళ్ళ పట్టాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా కామిరెడ్డి నాని మాట్లాడుతూ దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి పేదల పక్షపాతిగా ఉంటూ వారి అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తున్నారని సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పేదవారికి చేరవేసే దిశగా అనుక్షణం అడుగులు వేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నిట్టా లీలా నవకాంతం, సర్పంచ్ చిలకా సుబ్బారావు , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిట్టా గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతతో క్రైస్తవ హక్కులు కాపాడుకోవాలి

**బిబిఎస్ ఆత్మీయ సమ్మేళనంలో పలువురు అభిప్రాయం**




**రాజమహేంద్రవరం, మార్చి 12 (శ్రీచక్ర) :**

క్రైస్తవ పరిరక్షణ కోసం స్నేహపూర్వక వాతావరణంలో పెంపొదించు కొనుటకు బిక్కవోలు బైబిల్ స్కూల్ గ్రాడ్యుయేట్స్ ఆధ్వర్యంలో కోనసీమ జిల్లా రాయవరంలో ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ప్రముఖ క్రైస్తవ నాయకులు పాల్గొని క్రైస్తవులకు ఎదురయ్యే వివిధ రకాలైన ఒత్తిళ్లు పరాభావాలను,ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని రాజ్యాంగంలో భారతీయులకు మత స్వేచ్ఛ స్వీయ మత సేకరణ ఉన్నాయని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డేవిడ్ రాజు పోలవరం , భాస్కర్ పాల్ నిడసనమెట్ల పాల్గొని తగిన విధంగా సూచనలు సలహాలు ఇచ్చారు ప్రతి మూడు నెలలకు ఒకసారి బిబిఎస్ గ్రాడ్యుయేట్స్ కలుసుకుని ఆత్మీయ కుటుంబంగా ఏకమై ఒకరి కష్టసుఖాల్లో ఒకరు పాల్గొంటూ యోగక్షేమాలు తెలుసుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని న్యూ జనరేషన్ సొసైటీ ప్రెసిడెంట్ గుడివాడ బాబ్జి అన్నారు సెక్రటరీ డేవిడ్ కింగ్ మాట్లాడుతూ మన సంస్థ ద్వారా ఎంతో మందికి సహాయం చేశామని ఈ సంస్థకు దాతలు ముందుకు వచ్చి తగిన విధంగా స్పందించి సహకరించాలని అన్నారు ట్రెజరర్ వెంకటరావు మాట్లాడుతూ అనేక మంది కోసం ఆలోచించి ఇవ్వడానికి ముందుకు రావాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు జాయింట్ ట్రెజరర్ కోటేశ్వరరావు వైస్ ప్రెసిడెంట్ కె.వి ప్రసాద్ జాయింట్ సెక్రటరీ అండ్ సాంసన్ రాజ్ తదితరులు సభను ఉద్దేశించి అనేకమైన సూచనలు సలహాలు ఇచ్చారు ఈ కార్యక్రమానికి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ తాతపూడి నానిబాబు (నతానియేల్)ఆతిథ్యం ఇచ్చారు ఈ కార్యక్రమంలో దైవ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో తీరిన విద్యుత్ సమస్య

**ద్వారకాతిరుమల. మార్చి 12(శ్రీచక్ర) :**



మండలంలోని ఎం నాగులపల్లి గ్రామంలో గత కొంతకాలం నుంచి వోల్టేజ్ సమస్యతో ఇబ్బందులకు గురవుతున్న గ్రామస్తులు విద్యుత్ సమస్యతో తమ ఇళ్లల్లో లైట్లు టీవీలు ఫ్రిజ్లు వంటి విలువైన వస్తువులు పాడైపోతున్నాయని ఈ సమస్యను సరిచేయాలని కోరిన గ్రామస్తులు వారి ఫిర్యాదు మేరకు సంబంధిత విద్యుత్ అధికారు నాగులపల్లి గ్రామంలో సమస్య ఎక్కువగా ఉన్న రెండు వేరువేరు ప్రదేశాల్లో మూడు లక్షల 60 వేల రూపాయల విలువ గల రెండు 63 కెవిఎ ట్రాన్స్ఫార్మర్లు అమర్చి గ్రామస్తుల విద్యుత్ సమస్యను తీర్చిన విద్యుత్ అధికారులు ఈ కార్యక్రమంలో నాగులపల్లి గ్రామ సర్పంచ్ సునీల్ మరియు వైయస్సార్ నాయకులు బాపనయ్య ఎలక్ట్రికల్ ఏడీ ఈ గోపాలకృష్ణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు నరేంద్ర మోడీ ప్రభుత్వానికి దేశద్రోహులు, ఉగ్రవాదుల్లా కనిపిస్తున్నారా





**భీమవరం, మార్చి 12 (శ్రీచక్ర) :**

దేశానికి అన్నం పెట్టే రైతాంగం నరేంద్ర మోడీ ప్రభుత్వానికి దేశద్రోహుల్లా ఉగ్రవాదుల్లా కనిపిస్తున్నారని అందుకనే వారు చేస్తున్న ఆందోళన పై దాడులు నిర్బంధాలు విధిస్తుందని, రైతుల ప్రాణాలు తీయటానికి సిద్ధపడుతుందని రైతు కార్మిక సంఘాల నేతలు దుయ్యబట్టారు. ఈనెల 14న ఢిల్లీలో జరుగుతున్న రైతాంగ పోరాటాన్ని జయప్రదం చేయాలని రైతు కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ప్రచార యాత్ర భీమవరంలో మంగళవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి యాత్రను ప్రారంభించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జుత్తిగ నరసింహ మూర్తి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కం శెట్టి సత్యనారాయణ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి వాసుదేవరావు మాట్లాడుతూ దేశంలో రైతులు కార్మికులు ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వానికి దేశద్రోహుల్లా కనపడుతున్నారని అన్నారు. దేశ ప్రజలకు నరేంద్ర మోడీ ఇచ్చిన వాగ్దానాలు ఏ ఒక్కటీ అమలు చేయకపోగా కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్ల రూపాయలు పన్ను రాయితీలు ఇచ్చి, బ్యాంకు బకాయిలు రద్దు చేస్తుందని అన్నారు. నల్ల చట్టాలను తెచ్చి రైతులను భూములకు దూరం చేసే కుట్ర చేసిందని దానిని రైతులు ప్రతిఘటించి నివారించుకున్నారని అన్నారు. ఆ సందర్భంగా 700 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. 2021 రైతుల పోరాటానికి తలవంచిన ప్రభుత్వం నల్ల చట్టాలను రద్దుచేసి రైతులకు క్షమాపణ చెప్పి గిట్టుబాటు ధరకు చట్టం చేస్తానని వాగ్దానం చేసిందని ఇప్పటికి సంవత్సరంనరైన ఆ వాగ్దానం నెరవేరలేదని అన్నారు. బ్రిటిష్ కాలం నుంచి పోరాటాల ద్వారా సాధించుకున్న చట్టాలను మార్చి కార్పొరేట్లకు అనుగుణమైన చట్టాలను తీసుకురావడం కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని దీనిని దేశంలో ఉన్న కార్మికులు ఉద్యోగులు పెద్ద ఎత్తున నిరసిస్తున్న నిద్ర నటిస్తుందని అన్నారు. కవులు రైతులకు ఇవ్వవలసిన రుణాలు ఇవ్వకుండా, ఉపాధి కార్మికులకు బడ్జెట్లో కేటాయించాల్సిన నిధులు కేటాయించకుండా మోసగిస్తుందని అన్నారు. గతంలో నోట్లు రద్దు, జిఎస్టి వంటి విషయాలలో ఆర్భాటం చేసి ఇది ప్రజల కోసమే చేస్తున్నానని చెప్పిన మాటలు తేటతెల్లమయ్యాయని, ఇప్పుడు రామాలయ నిర్మాణం పేరుతో కపటనాటకాలు ఆడుతోందని అన్నారు. ఇటీవల జరిగిన డబ్ల్యుటివో సమావేశంలో అమెరికా మూడవ ప్రపంచ దేశాలపై ఆంక్షలు విధించి రైతులకు సబ్సిడీలు ఇవ్వకూడదని, ఎటువంటి హామీలు ఇవ్వకూడదని ఒత్తిడి చేస్తుందని దానిని ప్రతిఘటించడంలో మన ప్రభుత్వం విఫలమైందని అన్నారు. అమెరికాలో ఏడాదికి 8500 డాలర్లు రైతుకు సబ్సిడీ ఇస్తా ఉంటే మనదేశంలో కేవలం 250 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని ఇది అత్యంత దారుణమైన విషయమని అన్నారు. వ్యవసాయక దేశంగా పేరుగాంచినటువంటి భారతదేశం ఇవాల్టికి వ్యవసాయ ఆధారంగా బ్రతుకుతున్న వ్యవసాయ కార్మికులు రైతులు కవులు రైతులు లక్షల మంది పొట్ట కొట్టి పాలన సాగిస్తున్న ఈ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడం తప్ప మరో మార్గం లేదని అన్నారు. ఈనెల 14వ తేదీన ఢిల్లీలో జరుగుతున్న ఆందోళనతో పాటు రాష్ట్రంలో అన్ని మండలాల్లోనూ రైతాంగం వ్యవసాయ కార్మికులు కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన చేయాలని బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఖండిస్తూ రానున్న ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వానికి బిజెపికి మద్దతు తెలియజేస్తున్న పార్టీలను కూడా ఇంటికి పంపించాలని విజ్ఞప్తి చేశారు. అంబేద్కర్ సెంటర్ నుంచి విస్స కోడేరు, పెన్నాడ మీదుగా వీరవాసరం నుంచి కొనితివాడ. నవుడూరు అండ్లూరు పాలకోడేరు మీదుగా ఉండి ఆకివీడు కాళ్ళ మండలాలకు ప్రచార యాత్ర చేరుకుంది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎం ఆంజనేయులు, గొర్ల రామకృష్ణ ఇంజేటి శ్రీనివాసు పట్టణ పేదల సంక్షేమ సంఘం నాయకులు ఎం వైకుంఠరావు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు వరలక్ష్మి శేష పూ ఆశ్రయ, బి సూర్యచంద్ర, డేగల నాగు, నారాయణమూర్తి, త్రిమూర్తులు, శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసిన అప్సడా వైస్ చైర్మన్ వడ్డీ రఘురామ్






● **మత్స్యకార భరోసా నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొన్న వడ్డీ**

**తాడేపల్లిగూడెం, మార్చి12(శ్రీచక్ర) :**

ఈరోజు తాడేపల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఏపీ ఆక్వాకల్చర్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ (క్యాబినెట్ హోదా) వడ్డీ రఘురామ్ నాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం మత్స్యకార భరోసాలో భాగంగా 23,458 మంది మత్స్యకారుల సమ్మిళిత అభివృద్ధి జీవనోపాధికి 161 కోట్ల 86 లక్షల 2వేల రూపాయల నిధులకు సంబంధించిన చెక్కును గౌరవ ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డి అందచేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేదు, కమిషనర్ సూర్య కుమారి, చీఫ్ సెక్రటరీ పూనమ్ మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భూలక్ష్మి దేవి అమ్మవారి 49వ వార్షికోత్సవ మహోత్సవాలు ప్రారంభం

**జీలుగుమిల్లి, మార్చి 12 (శ్రీచక్ర) :**

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ శోభకృత్ నామ సంవత్సర పాల్గుణ శుద్ధ తదియ అనగా 13-03-2024 బుధవారం ఉదయం 7-56 ని: నుండి ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం దర్భగూడెం గ్రామ ఆరాధ్య దేవత శ్రీ భూలక్ష్మి దేవి అమ్మవారి ఉత్సవ కార్యక్రమములు అత్యంత వైభవంగా ప్రారంభించి 17-03-2024 ఆదివారం వరకు అంగరంగ వైభవంగా ఉత్సవాలు జరుగుతాయని ఆలయ కమిటీ వారు తెలిపారు. ముందుగా ఆలయ అర్చకులు త్రినాథ్,, రవికుమార్ మాట్లాడుతూ ఉదయం మంగళ వాయిద్యాలతో పచ్చ తోరణాలతో హారతులతో కుంకుమార్చనలు చేసి ఉత్సవాలకు శ్రీకారం చుడతామని అమ్మ దయతో అంతా మంచే జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి దీవెనలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు తెల్లం బాలరాజు పోలవరం ఇంచార్జ్ తెల్లం రాజ్యలక్ష్మి వైసీపీ సీనియర్ నాయకులు సొసైటీ అధ్యక్షులు కొల్లూరి రాంబాబు పంచాయతీ సర్పంచ్ సున్నం ఉషారాణి ఉప సర్పంచ్ కేతిరెడ్డి రాఘవరెడ్డి ఎంపీటీసీ కంచర్ల సుధారాణి గ్రామ పెద్దలు పాల్గొని ఉత్సవాలను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఉత్సవ కమిటీ పెద్దలు మాట్లాడుతూ ఎంతో పవిత్రంగా ఘనంగా ప్రతి సంవత్సరం శ్రీ భూలక్ష్మి దేవి అమ్మవారి ఉత్సవాలను జరుపుకోవడం జరుగుతుందని కోర్కెలను తీర్చే తల్లి దీవెనలు భక్తులందరూ పొందాలని వివిధ గ్రామాల నుంచి వచ్చే భక్తులు యువకులు స్థానికంగా ఉన్న వివిధ సంఘా నాయకులు యువకులు ఈ ఉత్సవాలలో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని ఎవరు కూడా అసంఘటిత కార్యక్రమాలకు పాల్పడకుండా సంఘటీతంగా సహకరించి ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. పోలీసు వారి నిఘా ప్రతి ఒక్కరిపై ఉంటుందని ఎవరైనా అసంఘటిత కార్యక్రమాలకు పాల్పడిన ఉత్సవాలకు ఆటంకాలు కలిగించిన చట్టపరంగా వారిపై తగిన చర్యలు తీసుకోబడునని తెలిపారు. భక్తులు మొక్కుకున్న మొక్కులను చెల్లించుకుని తల్లి దీవెనలు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించాలని పోలీసు వారు రెవెన్యూ వారు మీడియా వారు పంచాయతీ వారు ఉత్సవాలకు మీ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆలయ కమిటీ వారు కోరారు.






# ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**తాడేపల్లిగూడెం, మార్చి 12(శ్రీచక్ర) :**

యువజన శ్రామిక రైతు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గంలో మంగళవారం ఘనంగా జరిగాయి. పట్టణంలోనూ, తాడేపల్లిగూడెం రూరల్, పెంటపాడు మండలాల్లో పార్టీ శ్రేణులు అత్యంత ఉత్సాహంగా పార్టీ పుట్టినరోజు వేడుకలు చేసుకున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాలను ఎగురవేశారు. వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ 14 ఏళ్ల క్రితం వైయస్ జగన్మోహన్ రెడ్డి తన తండ్రి ఆశయ సాధన కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించారని పేర్కొన్నారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రంలో రెండుసార్లు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంతో పాటు అదే సమయంలో కేంద్రంలోనూ రెండు సార్లు కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగేలా అత్యంత కీలక భూమిక పోషించారన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం కాంగ్రెస్ పార్టీకి కనీసం కృతజ్ఞత లేకుండా వైయస్ కుటుంబాన్ని అనేక ఇబ్బందులకు గురి చేసిందన్నారు. తన తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణంతో గుండె ఆగి ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను పరామర్శించి ఆదుకునేందుకు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఓదార్పు యాత్ర చేస్తానంటే కాంగ్రెస్ అధిష్టానం అంగీకరించలేదన్నారు. దాంతో జగన్ మోహన్ రెడ్డి కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చేసి తన తండ్రి ఆశయాలు సాధన కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించారు అన్నారు. పేద ప్రజల సంక్షేమానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాటుపడుతుందన్నారు. నేడు పెత్తందారి పార్టీలన్నీ ఒకవైపు ఉంటే పేదల పార్టీ అయిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరొకవైపు ఉందని తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని పేదల పార్టీగా తీర్చిదిద్దారన్నారు. నేడు ప్రతి కుటుంబానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా అండగా ఉందన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మరోసారి గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేసేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. పట్టణంలోని పార్టీ నియోజకవర్గ కార్యాలయం వద్ద వైఎస్ఆర్సిపి నాయకులు కొట్టు విశాల్ పార్టీ జెండా ఎగురవేశారు. పోలీస్ ఐలాండ్ సెంటర్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టౌన్ ప్రెసిడెంట్ గుండుబోగుల నాగు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు తెన్నేటి జగ్జీవన్, వన్ టౌన్ జెసిఎస్ కన్వీనర్ కొలుకులూరి ధర్మరాజు, యూత్ ప్రెసిడెంట్ చిటకన ప్రసాద్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొడ్డు సాయి బాబా, మాజీ కౌన్సిలర్లు పచ్చమట్ల సావిత్రి, వార్డ్ ఇన్చార్జిలు రాజా త్రినాథ్, వట్టి బుజ్జి, మిద్దె ఆదినారాయణ, వెలనాటి సత్తిబాబు, అడ్డాల నరసింహారావు, బొద్దాని శ్రీనివాస్, ప్రసాదు, మారిశెట్టి వెంకటరమణ, ఎజ్జల బాబు, గురజాడ బ్రహ్మాజీ, నున్న ఆనంద్, కే.పెంటపాడు ఎంపీటీసీ పొట్ల ఏడుకొండలు, పెద్ద తాడేపల్లి వైఎస్ఆర్సిపి నాయకులు కారింకి వీర్రాజు, ఇంకా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా రూరల్ మండలం కృష్ణయ్యపాలెం, జగన్నాధపురం, మాధవరం తదితర గ్రామాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. పార్టీ జెండాలను ఎగరవేసి, వైఎస్ రాజశేఖర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, మండల పార్టీ ప్రెసిడెంట్, నవాబుపాలెం సొసైటీ చైర్మన్ జడ్డు హరిబాబు, జగన్నాధపురం సర్పంచ్ ఉండ్రాజవరపు చంద్రిక, ఎంపీటీసీ నాగులు, ఇంకా ఆయా గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పెంటపాడు మండలం రావిపాడు గ్రామంలో మండల పార్టీ ప్రెసిడెంట్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కైగాల శ్రీనివాసరావు పార్టీ జెండా ఎగురవేశారు. గ్రామ సర్పంచ్ పెన్నాడ సూరిబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బి కొండేపాడు గ్రామంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీటీసీ గణపతి, సొసైటీ డైరెక్టర్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన జరిగిన వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



● **గంగవరపు రమేష్ అనురాధ**

**ఉదయగిరి/వరికుంటపాడు, మార్చి12 (శ్రీచక్ర) :**

అవినీతి అక్రమాల చంద్రబాబు పరిపాలనకు చరమగీతం పాడి 2011 మార్చి 12వ తేదీన యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీని స్థాపించి రాష్ట్రంలో ఒంటరి పోరాటం చేసి, రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేసి 2019లో 151 యొక్క స్థానాలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రజలకు వైయస్ రాజశేఖర్ రెడ్డి అందించిన స్వర్ణ యుగాన్ని తన పాలనలో మరొకసారి అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభినందనీయుడని మండలంలోని మహమ్మదాపురం పంచాయతీ గొల్లపల్లి గ్రామానికి చెందిన పంచాయతీ వార్డు సభ్యులు, విద్యా కమిటీ చైర్మన్ గంగవరపు అనురాధ, రమేష్ తెలిపారు. తన నివాసం నందు వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబం, నవరత్నాల పథకాలతో, ఇతర సంక్షేమ పథకాలతో ప్రజలందరూ లబ్ది పొందారని వారు అన్నారు. రానున్న ఎన్నికల్లో మరొకసారి జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా, ఉదయగిరి నుంచి మేకపాటి రాజగోపాల్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలుపొందడానికి ప్రతి కార్యకర్త సైనికుడు లాగా కృషి చేయాలని వారు సూచించారు.

# మిడ్ డే మీల్స్ రేషన్ బియ్యం పక్కదారి

- **దాంతో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందాలైనటువంటి పరిస్థితి**
- **దానిపై ప్రధానోపాధ్యాయులు ఉన్నత అధికారులకు తెలియజేయగా స్పందించిన పౌరసరఫరాల శాఖ**
- **క్షేత్ర పరిశీలనకు వచ్చిన అసిస్టెంట్ పౌరసరఫరాల అధికారి అంకయ్య**



**ఉదయగిరి/వరికుంటపాడు, మార్చి 12 (శ్రీచక్ర) :**

వరికుంటపాడు మండలం లోని తూర్పు బోయమడుగులో రేషన్ షాపు డీలర్ మిడ్ డే మీల్స్ పక్కదారి పట్టించడంతో పాఠశాల విద్యార్థులకు రేషన్ బియ్యం అందక గత నాలుగు నెలలుగా ప్రధానోపాధ్యాయులు స్థానిక ప్రజల సహాయ సహకారాలతో సొంతంగా ఏర్పాటు చేస్తూ చర్యలు తీసుకున్నారు. అయితే గత రెండు రోజులుగా రేషన్ బియ్యం స్థానిక ప్రజల నుంచి అందకపోవడంతో ఈ విషయం ఆయన ఉన్నత అధికారులకు తెలియపరిచారు. దాంతో మండల రెవెన్యూ అధికారులు మరియు మండల విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకొని పాఠశాలకు రేషన్ బియ్యం అందే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ విషయం జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో మంగళవారం నాడు జిల్లా అసిస్టెంట్ పౌరసరఫరాల అధికారి అంకయ్య క్షేత్రస్థాయి పరిశీలనకు రావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల శాఖ అసిస్టెంట్ అధికారి దేవినేని అంకయ్య మాట్లాడుతూ మండల డిప్యూటీ తహశీల్దార్ చెంచయ్య ఆధ్వర్యంలో స్థానిక వీఆర్వో తో కలిసి రేషన్ షాప్ నెంబర్ 18 పరిశీలించానని అన్నారు. రేషన్ షాప్ స్టాక్ లిస్ట్ పరిశీలించగా లెక్కల్లోకి రాని 2875 కిలోల బియ్యం గుర్తించామని తెలిపారు. దాంతో షాప్ నెంబర్ 18 ను సీజ్ చేయడం జరిగింది అని తెలిపారు. అంతేకాకుండా రేషన్ షాప్ డీలర్ పై 6%ూ% కేసు నమోదు చేసి ఉన్నతాధికారులకు నివేదిక అందజేయడం జరుగుతుందని తెలిపారు.

# మేం సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమం



**జీలుగుమిల్లి, మార్చి 12(శ్రీచక్ర) :**

జీలుగుమిల్లి మండలంలోని ప్రతి బూత్ కమిటీ సభ్యులకు వద్దకు వెళ్లి బూత్ కిట్లు, మరియు ఓటర్ లిస్టులు. పంపిణీ చేస్తూ జగనన్న ఆదేశాల మేరకు బూత్ కమిటీ సభ్యులకు బాధ్యతలను వివరిస్తూ మండలంలో పర్యటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో –జడ్పిటిసి మల్లం వసంతరావు, ఎంపీపీ కొర్సా పోచమ్మ, సొసైటీ చైర్ పర్సన్ బోధ శ్రీనివాస్ రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ వనమా రామకృష్ణ, వైస్ ఎంపీపీ సోమగాని శ్రీనివాసరావు, రెండవ వైస్ ఎంపీపీ ఉప్పల లలిత కుమారి, బీసీ సెల్ అధ్యక్షులు చిట్టిపొమ్మ శ్రీనివాసరావు, కో ఆప్షన్ నెంబర్ బూరుగు ప్రేమ్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు తగరం రాంబాబు, పార్టీ టౌన్ ప్రెసిడెంట్ చక్రి, ఆలయ కమిటీ చైర్మన్ కక్కిరాల రాము, మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు ఉత్సాహంతో ఉప్పొంగుతున్న సముద్ర కెరటాలు వలే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మంచి విజయాన్ని అందించడానికి మేం సిద్ధం మా బూత్ సిద్ధం అంటూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# నిరుపేద అనారోగ్య బాధితులకు ఆర్థిక సహాయం



**ఉదయగిరి, మార్చి 12 (శ్రీచక్ర) :**

ఉదయగిరి మండలం లోని కొండాయపాలెం పంచాయతీ దుర్గంపల్లి గ్రామానికి చెందిన బకీర్ తిరుపతయ్య వజ్రమ్మ దంపతుల కుటుంబానికి చెందిన తిరుపతయ్య తమ్ముడు రమణయ్య టీవీ లివర్ వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని గంగిరెడ్డిపల్లి లో ఉన్న ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ దృష్టికి స్థానిక నాయకులు తీసుకువెళ్లారు. వెంటనే ఆయన చలించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఎన్నికల హడావుడిలో షెడ్యూల్ బిజీగా ఉన్న కారణంగా మీ ఇంటి వద్దకు రాలేకపోతున్నానని, త్వరలో కలుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి ,కాకర్ల సునీల్, బొజ్జ నరసింహులు, తదితర మండల నాయకులు కార్యకర్తలు టిడిపి అభిమానులు పాల్గొన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ స్పందించిన తీరుపై స్థానిక నాయకులు కార్యకర్తలు, ప్రజలు అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

# మన్నేటి వెంకట రెడ్డిని కలిసిన కాకర్ల

- **కాకర్లకు అపూర్వ స్వాగతం పలికిన మన్నేటి వెంకటరెడ్డి**
- **కాకర్ల సురేష్ సునీల్ ను ఘనంగా సత్కరించిన మాజీ ఏఎంసీ మన్నేటి వెంకటరెడ్డి**

**ఉదయగిరి, మార్చి 12 (శ్రీచక్ర) :**

ఉదయగిరి నియోజకవర్గ మాజీ ఏఎంసి చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి ని ఉదయగిరి మండలం లోని గంగిరెడ్డిపల్లి స్వగృహం నందు ఉదయగిరి టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ మంగళవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నేటి వెంకట్ రెడ్డి మండలంలోని నాయకులు కార్యకర్తలు అభిమానులు తో కాకర్ల సురేష్ సునీల్ ను ఘన స్వాగతం పలికారు. అనంతరం మన్నేటి వెంకటరెడ్డి పుష్పం గుచ్ఛం అందజేసి శాలువా పూలమాలతో ఘనంగా ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ను సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన పరిణామాలను పక్కనపెట్టి, ఇద్దరం సేవకులం, ఉదయగిరి అభివృద్ధికి కృషి చేద్దాం, పేదల బతుకులు మారుద్దాం దీనికోసం శ్రమిద్దాం, ఉదయగిరిలో తెలుగుదేశం జెండా ఎగరవేద్దాం అని ఆప్యాయతగా పలకరించుకున్నారు. సైకో పాలనను అంత మొందించి రామరాజ్యం కోసం చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. నా గెలుపుకు కృషి చేయాలని సురేష్ మన్నేటిని కోరారు. పార్టీ విజయం కోసం శాయశక్తుల కృషి చేస్తానని మన్నేటి భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో ఉన్న ప్రతి నాయకుడు కార్యకర్తను కలుపుకొని ముందుకు వెళ్తానని కాకర్ల సురేష్ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ కమిటీ చైర్మన్ బొజ్జ నరసింహులు, మాలకొండయ్య, వివిధ గ్రామాల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## మినీ గురుకులంలో రోటరీ వైద్య శిబిరం



**గూడూరు రూరల్, మార్చి 12 (శ్రీచక్ర) :**

రోటరీ వెస్ట్ సేవా వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మినీ గురుకులం నందు విద్యార్థినిలకు ఎస్వీ రత్నం చారిటీస్ ఎస్ రామ్మోహన్ రావు సహకారంతో దంత వైద్య నిపుణులు డాక్టర్ నారాయణ డాక్టర్ రోహిణి డాక్టర్ గంగాధర్ రెడ్డి కంటి వైద్య నిపుణులు డాక్టర్ సత్య శ్రీ పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. పిల్లలకు బ్రష్ లు, పేస్టులు ,పంపిణీ చేశారు. కంటి పరీక్షలు నిర్వహించి మందులు, కంటి అద్దాలు పంపిణీ చేశారు. జనరల్ వైద్యులు మందులు అందజేశారు. ఈ కార్యక్రమం నిర్వాహకులు రామ్మోహన్ రావు మాట్లాడుతూ మా నాన్నగారు ఎస్వి రత్నం పేరు మీద చారిటీ ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటామని, ఈ కార్యక్రమాన్ని రోటరీ వెస్ట్ ద్వారా నిర్వహించటం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ క్లబ్ అధ్యక్షులు సనత్ కుమార్ రెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ %దీ%.శ్యామ్ సుందర్ రావు , ధనంజయ రెడ్డి, సిద్ధారెడ్డి, నాగులు, గిరిబాబు. రాజ్యలక్ష్మి, మేరీ ప్రియత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలతో సమర్ శంఖం మోగిస్తున్న ఆరూరు పంచాయతీ టిడిపి, జనసేన నాయకులు





**చిట్టమూరు ప్రతినిధి, మార్చి 12 (శ్రీచక్ర) :**

అధికార వైసీపీకి ముచ్చెమటలు పట్టిస్తున్న ప్రతిపక్ష టిడిపి, రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో పాశం సునీల్ కుమార్ నీ గెలిపించడమే అంతిమ లక్ష్యంగా పనిచేస్తున్న టిడిపి నాయకులు ఇటీవల కాలంలోనే చిట్టమూరు మండలం మొత్తం పంచాయతీ వారీగా అన్ని పంచాయతీలకు ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాలని చిట్టమూరు మండల టిడిపి మండల అధ్యక్షుడు గణపతి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి పరిచయం చేయడం జరిగింది అదే తరుణంలోని కొనసాగిస్తున్న ఆరూరు పంచాయతీ టీడీపీ జనసేన నాయకులు ఆరూరు పంచాయతీని సూపర్ సిక్స్ పథకాలతో చుట్టుముట్టేస్తున్నారు. ప్రతి ఇంటికే కాదు ప్రతి హృదయంలో కూరుకుపోయే విధంగా తిరుగుతున్న టిడిపి నాయకులు. ఈ కార్యక్రమంలో ఆరూరు సర్పంచ్ కాకి ఏడుకొండలు ,శివ రెడ్డి, ముత్తురాజ్,ఉదయ్, దేవుడు, పల్లం.గిల్లయ్య,పల్లం రాఘవులు, జనసేన నాయకుడు పల్లం.రాము ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వెందోడు గ్రామం వైసిపి నుండి 30 కుటుంబాలు టిడిపిలో చేరిక



**గూడూరు, మార్చి 12(శ్రీచక్ర):**

గూడూరు రూరల్ మండలం వెందోడు పంచాయతీకి చెందిన 30 కుటుంబాల వైసిపి వారిని స్థానిక నాయకుల ఆధ్వర్యంలో, వెంకటేశ్వర స్వామి దేవాలయం ట్రస్ట్ బోర్డు మాజీ ఛైర్మెన్ కనుమూరు హరిశ్చ%శీ%ద్రా రెడ్డి, మాజీ శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. వెందుడు గ్రామ వైసీపీ నాయకులు తలమంచి శ్రీనివాసులు రెడ్డి , యలపల్లి వెంకయ్య, గుంజి చెంచయ్య, చికోలు మల్లికార్జున్ తదితర ముఖ్య నాయకులను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లు రాజు,రవిరెడ్డి, మధురెడ్డి,మట్టం శ్రావణి రెడ్డి,భాస్కర్, నాగేశ్వరరావు, ముమ్మడి అమరేంద్ర,శ్రీనివాసులు, మనుబోలు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా పనిచేసి ఉదయగిరి కోటపై టీడీపీ జెండా రేపరేపలాడిద్దాం





- **ఒక్క అవకాశం ఇవ్వండి.. ఉదయగిరినిఅభివృద్ధి చేస్తా**
- **ఉదయగిరి ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్**

**ఉదయగిరి/జలదంకి, మార్చి 12 (శ్రీచక్ర) :**

ఉదయగిరి నియోజకవర్గం లోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి ఉదయగిరి కోటపై టీడీపీ జెండా రేపరేపలాడిద్దాం అని అన్నారు. ఒక్క అవకాశం ఇవ్వండి ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా ఉదయగిరి కోట పర్యాటక కేంద్రంగా చేయడమే తన లక్ష్యం అని ఉదయగిరి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాకర్ల సురేష్ తెలిపారు. మంగళవారం నాడు జలదంకి లోని స్థానిక పద్మావతి కల్యాణమండపం లో మండల పార్టీ అధ్యక్షులు పులుగుంట మధుమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇవ్వండి ఉదయగిరి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తానని ప్రత్యేకంగా నాకు అవకాశం ఇచ్చిన చంద్రన్నకు, లోకేష్, పవన్ అన్నలకు నేను రుణపడి ఉంటానని తెలిపారు. ఎలాంటి అవినీతి లేకుండా ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. రాజకీయాల్లోకి రావడానికి కుటుంబ వారసత్వం అక్కరలేదని ప్రజాసేవ చేయాలనే దృఢ సంకల్పం అంకితభావం ఉంటే చాలని అలాంటి వారికి తప్పక ఆదరణ లభిస్తుందని సురేష్ తెలిపారు. ఉదయగిరి టిడిపి జనసేన భాజపా ఉమ్మడి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తనను అభ్యర్థిగా ప్రకటిస్తూ తీసుకున్న నిర్ణయం నాతో పాటు టిడిపి శ్రేణుల్లో ఎంత ఉత్సాహాన్ని విశ్వాసాన్ని నింపిందని సురేష్ పేర్కొన్నారు. ప్రజల సంక్షేమ తెలిసిన, అభివృద్ధి చేయగల నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రావాలని అన్నారు. నా ఆస్తులు పెంచుకునేందుకు, నా వ్యక్తిగత వ్యాపారాలు విస్తరించుటకు తాను రాజకీయాల్లోకి రాలేదని ప్రజాసేవ చేసేందుకు ముందుకు వచ్చానని తెలిపారు. ముఖ్యంగా ఉదయగిరి ప్రాంతాన్ని రాష్ట్రంలోని ప్రత్యేకంగా చెప్పుకునే విధంగా అభివృద్ధి చేయాలని నిశ్చయించుకున్నట్లు సురేష్ స్పష్టం చేశారు. నియోజకవర్గం లోని ప్రజలకు ఏ కష్టం వచ్చినా నిజాయితీ, అంకితభావంతో పని చేస్తానన్నారు. రాబోయే ఎన్నికల్లో నాకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు. ప్రజా పాలనలో దక్షిత దర్శనికతకు చిరునామాగా తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నిలిచారని ఆయన సారథ్యంలో రాష్ట్రంలో అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కుతుందని తెలిపారు. చదువు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా ఉద్యోగాన్ని కల్పించే లక్ష్యంతో పనిచేస్తానని యువతకు అవసరమైన నైపుణ్య శిక్షణ ఇప్పించి హైదరాబాద్, విశాఖ, బెంగుళూరు, ముంబై, చెన్నై నగరాల పరిశ్రమలతో అనుసంధానం చేసి వారికి ఉద్యోగం వచ్చేవరకు ప్రత్యేక బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ లో చేరాలని ఆసక్తి ఉన్నవారికి కావలసిన శిక్షణ ఇచ్చి అవసరమైతే వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఉదయగిరి లో అవినీతికి తావు లేకుండా పారదర్శంగా పాలన అందిస్తానని అధికార పార్టీ అవినీతితో విసిగిపోయిన ప్రజలకు అవినీతి రహిత పాలన అంటే ఏమిటో ఆచరణలో చేసి చూపిస్తానని ఆయన పేర్కొన్నారు. తెలుగుదేశం, జనసేన భజప పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా తాను ఎన్నికల బరిలో ఉన్నానని అయితే నాకు ఇది ఒక ప్రత్యేకమైన బాధ్యత అన్నారు. బీజేపీ, తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ విదేయలకు స్వాగతం పలుకుతున్నానని తెలిపారు. ఉదయగిరి ని శాంతియుతంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో పని చేస్తున్నానని వర్గ పోరు, ఘర్షణల ను వ్యక్తిగత దాడులను ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించడం ప్రజాస్వామ్యంలో మంచి పద్ధతి కాదన్నారు. వ్యక్తిగత దాడులు ఎవరు చేసినా సహించేది లేదన్నారు. రాబోయే టీడీపీ, బీజేపీ జనసేన కూటమి ఉమ్మడి ప్రభుత్వంలో వ్యక్తిగత వేధింపులు కక్ష సాధింపులు ఉండవని కచ్చితంగా చెబుతున్నానని అన్నారు. నా మనోగతం ఇప్పటికే పలుమార్లు ప్రజలకు తెలియజేశానని అందరు సహకరించి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. యువత ఓటు అనే వజ్రాయుధంతో రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న వైసీపీ పాలనను అంతం చేయాలని కోరారు. వైసీపీ ప్రభుత్వంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేవని రైతులకు గిట్టుబాటు ధరలు, భవన నిర్మాణ కార్మికులకు సరైన ఉపాధి లేక అన్నీ వర్గాలు దగా పడ్డాయని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమం చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీని గెలిపించడానికి మీ అమూల్యమైన ఓటు వేసి ఉదయగిరి ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. చదువుకున్న పట్టభద్రులు విద్యార్థులు ప్రతి ఒక్కరూ సైనికులుగా పనిచేయాలని కోరారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో 25 పార్లమెంటు స్థానాల్లో బీజేపీ,టీడీపీ, జనసేన అభ్యర్థుల గెలుపు కోసం అందరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలికులు వికాష్ హరి కిషన్, వంటేరు జయచంద్రారెడ్డి, పూనూరు భాస్కర్ రెడ్డి, కొర్రపాటి రామారావు, మందపల్లి మాల్యాద్రి యాదవ్, కంచర్ల వినోద్ నాయుడు, పచ్చ పెంచల్ నాయుడు, సర్పంచ్ ఉన్నం సరస్వతి, రవి, మునగాల తిరుమల రెడ్డి, అప్పలనాయుడు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

**గూడూరు, మార్చి 12 (శ్రీచక్ర):**

గూడూరు పట్టణంలో వైకాపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.స్థానిక బనిగిసాహెబ్ పేట ప్రాంతంలో ఏర్పాటై ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద వైకాపా నియోజక వర్గ సమన్వయ కర్త మేరిగ మురళీధర్,స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ,పార్టీ సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి తదితరులు నాయకులు,కార్యకర్తల నడుమ వేడుకలు జరుపుకున్నారు.ముందుగా దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.పార్టీ జెండాను ఎగుర వేశారు.అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.జోహార్ వైఎస్సార్ అంటూ నినదించారు. ఈ సందర్భంగా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ది మరియు ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ మాట్లాడుతూ.. వైయస్ జగన్మోహన్ రెడ్డి కులాలకు అతీతంగా, రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అందించారన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ పూర్తి చేశారని కీర్తించారు.అదేబాటలో ఆయన తనయుడు సీఎం జగన్మోహన్ రెడ్డి పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని కొనియాడారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తనను గెలిపించేందుకు అందరూ కృషి చేయాలని ఆయన వివరించారు.స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ..మహానేత వైఎస్సార్ మరణించిన తరువాత జగన్మోహన్ రెడ్డిని కాంగ్రెస్,టిడిపి వంటి పార్టీలు అనేక ఇబ్బందులకు గురిచేసినా ధైర్యంగా ముందడుగు వేశారన్నారు.ప్రజలే నా వాళ్ళు అంటూ ముందుకు కదలడంతో నేడు దేశంలోనే గుర్తింపు పొందారని తెలిపారు.ప్రజా సంకల్పయాత్రలో ప్రజల ఇబ్బందులు గుర్తించి ఆ ప్రకారంగా సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల హ్రుదయాల్లో జగన్ నిలిచిపోయారని పేర్కొన్నారు.సంక్షేమ పథకాలకు సంబంధించిన




నగదు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయడం వైకాపాకే సాధ్యమైందన్నారు.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రిజర్వేషన్లను అమలు సీఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేశారని తెలిపారు.వచ్చే ఎన్నికల్లో మేరిగ మురళి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని దేవసేనమ్మ వివరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చేవూరి విజయమోహన్ రెడ్డి,బొమిడి శ్రీనివాసులు,మల్లు విజయకుమార్ రెడ్డి,కోడూరు మీరారెడ్డి,నాశిన నాగులు,బత్తిని విజయకుమార్,కొండూరు సునీల్ రెడ్డి,బాబు రెడ్డి,మగ్దూం మొహిద్దీన్,పూర్ణచంద్ర,అశోక్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,కుమార్ రాజా,అన్నం మురళి,హాషిమ్,సాయి,ముని తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**